జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :102 పేజీలు 8 వెల : 5 మంగళవారం 30 డిసెంబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను



జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV

Contact : 94401 40418, 63038 17489



2వ పే..

## ఆరావళిపై ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీం స్టే

కొత్తకమిటీతో ఆరావాళిపై అధ్యయనానికి ఆదేశం

ఓం నారసింహో విజయతే
దేవదాయ ధర్మదాయ శాఖ - ఆంధ్రప్రదేశ్

## శ్రీ మద్దులేటి నరసింహస్వామి వారి దేవస్థానము

ఆర్.యస్.రంగాపురం గ్రామము, బేతంచెర్ల (మం), నంద్యాల జిల్లా.

## ముక్కోటి ఏకాదశి మహోత్సవములు -2025

పుష్యశుద్ధ అష్టమి ఆదివారం నుండి పుష్యశుద్ధ ద్వాదశి బుధవారము వరకు అనగా 28-12-2025 నుండి 31-12-2025 వరకు

నారసింహ కీర్తనం

సర్వపాప హరణం



## ఆహ్వానము



### ఉత్సవ కార్యక్రమములు

**తేది: 28-12-2025 - పుష్యశుద్ధ అష్టమి ఆదివారం**

ఉదయం: 6.00 గంటలకు
శ్రీస్వామి అమ్మవార్ల ప్రత్యేక పూజలు

సాయంత్రం: 5.00 గంటలకు
అంకురార్పణ, కలశపూజ, హోమము, మహామంగళహారతి.

రాత్రి 7.00 గం.నుండి
సహస్రదీపాలంకరణ మరియు హనుమద్ వాహనముపై శ్రీ స్వామి వారి ఉత్సవమూర్తి ఊరేగింపు.

రాత్రి 9.00 గం.నుండి
డి.జె. మధు డ్యాన్స్ ఈవెంట్స్ & ఆర్కెస్ట్రా, బేతంచెర్ల వారిచే భక్తుల, యాత్రికుల కాలక్షేపముగాను వివిధ వేషధారణలు.

**తేది: 29-12 -2025 పుష్యశుద్ధ దశమి సోమవారం**

ఉదయం: 06.00గం॥ల
శ్రీస్వామి అమ్మవార్ల ప్రత్యేక పూజలు
రాత్రి: 07.00 గం॥లకు
సహస్రదీపాలంకరణ
గజవాహనముపై
శ్రీ స్వామి ఉత్సవ మూర్తి ఊరేగింపు
రాత్రి : 09.00 గం॥లకు
విఘ్నేశ్వర నాటక కళాసమితి డోన్ వారిచే
సప్తమాంకములు నాటక ప్రదర్శన

**తేది : 30-12-2025 పుష్యశుద్ధ ఏకాదశి మంగళవారం ముక్కోటిఏకాదశి**

| | | |
|---|---|---|
| ఉదయం: | 03.00 గంటల నుండి | ప్రత్యేక పూజలు |
| ఉదయం: | 04.00 గంటల నుండి | ఉత్తరద్వార దర్శనము. |
| ఉదయం: | 11.00 గంటల నుండి | కళ్యాణ మహోత్సవము |
| మధ్యాహ్నం : | 12.00 గంటల నుండి | అన్నదాన కార్యక్రమము |
| సాయంత్రము : | 4.00. గంటల నుండి | గ్రామోత్సవము |
| రాత్రి : | 10.00. గంటల నుండి | అఖండ భజన |

**తేది: 31-12-2025- పుష్యశుద్ధ ద్వాదశి బుధవారం - తెప్పోత్సవము**

ఉదయం 10:40 ని:లకు
మహాపూర్ణాహుతి, శ్రీ చక్రస్నానము

సాయంత్రం 5:30 ని:ల నుండి
దేవస్థానము పుష్కరిణి నందు తెప్పోత్సవము

**కబడ్డీ పోటీలు**

1వ బహుమతి రూ.15,000-00 3 వ బహుమతి రూ.9,000-00
2 వ బహుమతి రూ.12,000-00 4 వ బహుమతి రూ.6,000-00
5 వ బహుమతి రూ.3,000-00

**బండలాగుడు పోటీలు ( రైతు సంఘాల ఆధ్వర్యంలో )**

6 పళ్ల విభాగము
1వ బహుమతి రూ.50,000-00 5 వ బహుమతి రూ.15,000-00
2వ బహుమతి రూ.40,000-00 6 వ బహుమతి రూ.10,000-00
3వ బహుమతి రూ.30,000-00 7 వ బహుమతి రూ.5,000-00
4వ బహుమతి రూ.20,000-00 8 వ బహుమతి రూ.3,000-00

న్యూ కేటగిరి విభాగము
1వ బహుమతి రూ.60,000-00 5 వ బహుమతి రూ.20,000-00
2వ బహుమతి రూ.50,000-00 6 వ బహుమతి రూ.15,000-00
3వ బహుమతి రూ.40,000-00 7 వ బహుమతి రూ.10,000-00
4వ బహుమతి రూ.30,000-00 8 వ బహుమతి రూ.8,000-00
9 వ బహుమతి రూ.5,000-00

ముక్కోటి ఏకాదశి మహోత్సవములకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీమద్దులేటి నరసింహస్వామి అనుగ్రహం పొందురుగాక....



గౌ.శ్రీ.కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి గారు
శాసనసభ్యులు, డోన్ నియోజకవర్గము.

అందరూ ఆహ్వానితులే
శ్రీ మద్దులేటి నరసింహస్వామి వారి సేవలో...

శ్రీ యం.రామాంజనేయులు M.Tech
ఉపకమీషనర్ & కార్యనిర్వహణాధికారి
వేదపండితులు, అర్చకులు మరియు ఇతర సిబ్బంది



గమనిక: 30-12-2025 న ఆర్.యస్. రంగాపురం నుండి దేవస్థానమునకు ఉచిత రవాణా సౌకర్యము కలదు.



శ్రీ మద్దులేటి నరసింహస్వామి దేవస్థానం

## శ్రీ మహాలక్ష్మి సమేత మద్దిలేటి నరసింహ స్వామి వారి దేవస్థానం,

దేవస్థానము నందు నూతనంగా నిర్మాణము చేపట్టు అభివృద్ధి పనులు
1) మహాప్రాకారము: రూ.12,00,00,000/-
2) గోశాల- రూ. 1,00,00,000/-
3) శాశ్వత నిత్యాన్నదాన సత్రము : రూ. 1,00,00,000/-
4) వసతి గదుల సముదాయము: రూ.15,00,00,000/-
5) ముఖద్వారము: రూ. 2,00,00,000/-

కావున పై నిర్మాణపు పనులకు భక్తులు విరివిగా విరాళములు అందించి శ్రీ స్వామి, అమ్మవార్ల కృపాకటాక్షాలకు పాత్రులు కండి.

గోశాల: A/c No: 585210048035308, IFSC CODE : UBIN0CG7999
నిత్యాన్నదాన సత్రము : A/c No: 585210048035353, IFSC CODE : UBIN0CG7999
మహాప్రాకారము, మొదలగు అభివృద్ధి పనులకు: A/c No: 101910100148431, IFSC CODE : UBIN0810193

ఆర్.ఎస్. రంగాపురం గ్రామం, బేతంచెర్ల మండలం, నంద్యాల జిల్లా.

యం. రామాంజనేయులు, M.Tech
ఉప కమిషనరు & కార్యనిర్వహాధికారి

## తిరుమలలో భారీగా ఏర్పాట్లు

తిరుమల: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని తిరుమలలో ఉత్తర ద్వార దర్శనానికి తితిదే విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. వేకువజామునే వివిఐపిల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.
నేటి నుంచి శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా తిరుమలకు రానున్నారు. ఈ నేపథ్యంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. తితిదే సీవీఎస్వో, జిల్లా ఎస్పీ, చీఫ్ ఇంజినీర్, పలు విభాగాల అధికారులు బీఆర్ నాయుడు వెంట ఉన్నారు. శిలాతోరణం, కృష్ణతేజ, ఏటీజీహెచ్ క్యూలైన్ ఎంట్రీ పాయింట్స్ వద్ద క్షేత్రస్థాయిలో సదుపాయాలను వారు పరిశీలించారు. వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి డిసెంబర్ 30, 31, జనవరి 1 తేదీల్లో 1.89 లక్షల టోకెన్లను ఈ-డిప్ ద్వారా తితిదే కేటాయించింది. టోకెన్లు ఉన్న భక్తులకే ఆ మూడు రోజుల్లో దర్శనం కల్పించనున్నారు. ఎంట్రీ పాయింట్స్ వద్ద టోకెన్ స్కానింగ్ పక్రియను ఛైర్మన్‌కు అధికారులు వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందీ తలెత్తకుండా క్యూలైన్ నిర్వహించాలని బీఆర్ నాయుడు అధికారులకు సూచించారు.

## కొడగట్టుకు రానున్న పవన్ కళ్యాణ్

జగిత్యాల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టును సందర్శించనున్నారు. జనవరి మూడో తేదీన డిప్యూటీ సీఎం కొండగట్టుకు రానున్నారు. ఈ సందర్భంగా ఆయన కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. తన పర్యటనలో భాగంగా కొండగట్టులో ఆలయ అభివృద్ధికి సంబంధించి కీలక కార్యక్రమాలను ఆయన చేపట్టనున్నారు. టీటీడీ నిధులతో సుమారు రూ.35 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు ఆలయ మౌలిక వసతులు, భక్తుల సౌకర్యాలను మరింత మెరుగుపరచే దిశగా ఉండనున్నాయి. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక అనుబంధం ఉంది. గతంలో ఏపీ రాజకీయాలకు సంబంధించి ఎన్డీఏ కూటమి పార్టీలతో పొత్తు పెట్టుకుంటున్నట్లు పవన్ కల్యాణ్ ఇదే ఆలయం నుంచి ప్రకటన చేశారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ కొండగట్టు అంజన్న ఆలయానికి వస్తుండటంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కొండగట్టుకు వచ్చి అంజన్న స్వామిని దర్శించుకోవడం పవన్ కల్యాణ్ విశేషంగా భావిస్తున్నారు. ఈ పర్యటన రాజకీయంగా, ఆధ్యాత్మికంగా కూడా ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. పవన్ కల్యాణ్ రాకతో కొండగట్టు ప్రాంతంలో భక్తులు, ఆయన అభిమానుల భారీగా తరలి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## ఎపిలో తగ్గిన క్రైమ్ రేటు

అమరావతి: గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఏపీలో క్రైం రేటు బాగా తగ్గిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయాల వల్ల నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. 2025 సంవత్సరానికి గాను వార్షిక నేర నివేదికను సోమవారం ఏపీ డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. మహిళలకు రక్షణ, మత్తు పదార్థాల రవాణా, సెల్‌ఫోన్లు రికవరీ వంటి అనేక వాటిలో మంచి పురోగతి సాధించామని చెప్పుకొచ్చారు. నిరంతరం సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈ నేరాలను మరింత తగ్గించేలా నూతన ఏడాదిలో పోలీసులు పని చేస్తారన్నారు. వచ్చే పదేళ్లల్లో పోలీసింగ్ ఎలా ఉంటుందనే దానిపై వర్క్‌షాపు నిర్వహిస్తున్నామని అన్నారు. పోలీసు విధుల్లో వచ్చిన
మార్పులు, సాంకేతిక పరిజ్ఞానం, ఎలా అందిపుచ్చుకోవాలో వివరిస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వర్క్‌షాపు ఉంటుందని వెల్లడించారు. అలాగే ఇటీవల కీలక కేసులను కూడా ప్రస్తావిస్తూ.. ఎలా చేధించారో వివరిస్తామని తెలిపారు. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా ఈ వర్క్‌షాపు ద్వారా అందరికీ తెలియచేస్తామన్నారు. అప్పా ఒక్కటే మనకు పెండింగ్‌లో ఉందని.. దానిపై త్వరలోనే ప్రకటన వస్తుందని తెలిపారు. చట్టానికి అందరూ సమానమే అని.. వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇందులో విజయం, అపజయం ఉండదని.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవమే తమ విధి అని స్పష్టం చేశారు. సేఫ్ ఏరియా అనుకుని కొంతమంది నక్సలైట్లు ఏపీలోకి వచ్చారని.. కానీ ఎప్పటికప్పుడు తాము నిఘా ఉంచి వారందరినీ పట్టుకున్నామన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి చైనాలో పెద్ద గ్యాంగ్స్ ఉన్నాయని తెలిపారు. మోసం జరిగిన వెంటనే ఆ దేశానికి నగదు వెళ్లిపోతుందని చెప్పారు. అందుకే ఇటువంటి కేసులలో నగదు వాపస్ అనేది చాలా కష్టమైన పని అని తెలియజేశారు. ఇటువంటి మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేంద్రం ఇచ్చిన నివేదిక ప్రకారం 36వ స్థానంలో ఏపీ ఉందనే వార్తలు వాస్తవం కాదని తేల్చిచెప్పారు. అది పాత సిస్టమ్ అని.. మన డేటాకు, వారి డేటాకు మధ్య ఉన్న తేడా వల్ల అలా వచ్చిందన్నారు. అప్పుడు వారి డ్యాష్ బోర్డులో తప్పు ఉందని తాము వారికి లేఖ రాశామని అన్నారు. ఇప్పుడు చూడండి.. డ్యాష్ బోర్డులో ఏపీ ఎక్కడ ఉందో తెలుస్తుందని తెలిపారు.

## తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

తిరుమల: శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తులకు స్వామివారి దర్శనాన్ని దివ్య అనుభూతిగా మార్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి అన్నారు.
ఈసారి వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్ల కేటాయింపులో విధానాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. వైకుంఠ ద్వార దర్శన విధులకు వచ్చిన సిబ్బంది వ్యవస్థను పూర్తిగా అర్థం చేసుకుని సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అధికారులతో అన్నారు. భక్తుల భద్రత, రద్దీ నిర్వహణకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక ఏఐ సాంకేతికత వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఈ సాంకేతికత ద్వార భక్తులు, వాహనాల రద్దీపై ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. టీటీడీ, పోలీస్, విజిలెన్స్ విభాగాల నుండి ఐటీ నిపుణులు సమన్వయంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు భక్తుల సమాచారాన్ని అప్డేట్ చేస్తూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 లోని ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల సెంటర్ లో ప్రదర్శించాలని చెప్పారు.

# పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం



హైదరాబాద్: పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన తీరుపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందని, ఇప్పుడు తమ ప్రభుత్వంపై బురద జల్లడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాగునీటి జలాలపై చర్చ జరిగింది. చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు.ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ ప్రభుత్వ చేతకానితనాన్ని మంత్రి ఎండగట్టారు. 2015లో ఈ ప్రాజెక్టు కోసం జీవో జారీ చేసినప్పటికీ, కేంద్ర జల సంఘానికి డీపీఆర్ సమర్పించడానికి నాటి ప్రభుత్వానికి ఏడేళ్ల మూడు నెలల సమయం పట్టిందని ఎద్దేవా చేశారు. ఆశ్చర్యకరంగా, డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు చేశారని, ఇది వారి పాలనలోని అస్తవ్యస్త విధానాలకు నిదర్శనమని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టి, దాని సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచిన కేసీఆర్.. పాలమూరు రంగారెడ్డి విషయంలో మాత్రం వివక్ష చూపారని ఉత్తమ్ ఆరోపించారు. పాలమూరు సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 1 టీఎంసీకి తగ్గించారని దుయ్యబట్టారు. అంతేకాకుండా, ప్రాజెక్టు పనులను ఉద్దేశపూర్వకంగానే నెమ్మదిగా చేయాలని నాటి రాజకీయ పెద్దలు అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే నాటికి 90 శాతం పనులు పూర్తయ్యాయని ఆ పార్టీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని మంత్రి ఖండించారు. అసలు ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 70,000 కోట్లకు పైగా ఉంటే, బీఆర్ఎస్ హయాంలో జరిగింది కేవలం రూ. 27,000 కోట్ల పనులు మాత్రమే. ఇది 90 శాతం ఎలా
అవుతుందని ఆయన ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులైన కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా వంటి వాటిని కూడా తొమ్మిదిన్నరేళ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును తమ ప్రభుత్వం 90 టీఎంసీల సామర్థ్యంతోనే పూర్తి చేసి తీరుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు తాము అధికారంలోకి వచ్చాక 11 పంపుల ఇన్‌స్టాలేషన్ పూర్తి చేశామని, ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు. హరీశ్‌రావుకు అంత అహంకారం ఎందుకని ప్రశ్నించారు.
ఎవరి హయాంలో ఏం జరిగిందో అంతా బయటపెడతామని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తాము 90టీఎంసీలు డిమాండ్ చేశామని చెప్పుకొచ్చారు. తాము 45 టీఎంసీలు మాత్రమే అడిగామని హరీశ్‌రావు దుష్ప్రచారం చేశారన్ని ÷ర్ అయ్యారు. అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ బతుకుతోందని ఎద్దేవా చేశారు. ఒక అబద్దాన్ని పదే పదే చెబుతూ.. అదే నిజం అవుతుందనుకుంటున్నారని మండిడ్డారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఓ పేరాగ్రాఫ్‌ను అవుటాఫ్ కాంటెక్ట్స్ తీసుకొస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా తానెందుకు లేఖ రాస్తానని ప్రశ్నించారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఒక భాగాన్నే చూపిస్తున్నారని.. కృష్ణా బేసిన్‌పై అసెంబ్లీలో ప్రెజెంటేషన్‌కు తాము సిద్ధమని స్పష్టం చేశారు. మేడిగడ్డ పునర్నిర్మాణం పనులకు డెడ్‌లైన్ పెట్టామని పేర్కొన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ నేతల చేతకాని తనాన్ని తమపై రుద్దవద్దని హితవు పలికారు. వారు ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సాగునీటి జలాలపై డీపీఆర్‌ను కేంద్రానికి పంపడానికి ఏడేళ్ల సమయం ఎందుకు తీసుకున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. డీపీఆర్ పంపే సమయానికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశారని చెప్పుకొచ్చారు. ఉమ్మడి పాలమూరు, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు..అన్యాయం చేస్తున్నామంటూ బీఆర్ఎస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

## ఆరావళిపై ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీం స్టే

న్యూఢిల్లీ: ఆరావళి పర్వత శ్రేణుల్లో మైనింగ్ వివాదంపై సిజెఐ జస్టిస్ సూర్యకాంత నేతృత్వంలో సోమవారం విచారణ సందర్భంగా కీలక నిర్ణయం ప్రకటించింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కు తీసుకుంది. ఇటీవల ఆరావళి కొండలకు ఆమోదించిన నిర్వచనాలకు సంబంధించిన కొన్ని వివరణలు అవసరమని సుప్రీం కోర్టు సోమవారం పేర్కొంది, అదే సమయంలో ఈ అంశంపై గత నెలలో జారీ చేసిన తీర్పుపై స్టే విధించింది. గతంలో అధికారులతో కూడిన కమిటీ చేసిన సిఫార్సుల పర్యావరణ ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తామని కోర్టు పేర్కొంది. ఆరావళి కొండల నిర్వచనంపై దాఖలైన సమస్యపై సుమోటో కేసులో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 100 మీటర్లలోపు ఎత్తు ఉన్న ఆరావళి పర్వతాల వద్ద మైనింగ్‌కు గతంలో అనుమతులు ఇచ్చింది సుప్రీంకోర్టు. తాజాగా గతంలో ఇచ్చిన ఆదేశాలపై స్టే విధిస్తూ నేడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణపరంగా పలు రాష్ట్రాలకు రక్షణ కవచంగా ఉన్న ఆరావళి పర్వతాలపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిర్వచనానికి సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అయితే ఈ కొత్త నిర్వచనం జాతీయస్థాయిలో దుమారం రేపుతోంది. ఈ క్రమంలో తాజాగా సుప్రీంకోర్టు స్పందించింది. గత నెల తాను ఇచ్చిన ఆదేశాలను సోమవారం నిలిపివేసింది. 'కోర్టు ఆదేశాలు, కమిటీ సిఫార్సులు నిలిపివేయడం అవసరమని మేం భావిస్తున్నాం. కొత్త కమిటీ ఏర్పాటయ్యేవరకు ఈ స్టే అమల్లో ఉంటుంది' అని ధర్మాసనం పేర్కొంది. కొత్త నిపుణుల బృందాన్ని ఏర్పాటుచేయాలని ఆదేశించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం, సంబంధిత రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జనవరి 21కి వాయిదా వేసింది.దేశంలోనే అతిపురాతన పర్వతశ్రేణి ఆరావళి. ఇక్కడ అక్రమంగా పొందిన అనుమతులతో అడ్డగోలుగా మైనింగ్ జరుగుతోందని ఎప్పటినుంచో ఆందోళన ఉంది. ఇలాంటి సమయంలో 100 మీటర్లు... అంటే 328 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్నవి మాత్రమే పర్వతాలంటూ కేంద్రం కొత్త నిర్వచనం చెప్పింది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్‌కు అనుమతించింది. దీనివల్ల హరియాణా, రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీకి ముప్పు తప్పదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆరావళి పర్వత శ్రేణులు ఉన్న రాష్ట్రాలు కొత్తగా మైనింగ్ లీజులేవీ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిషేధం విధించింది. గుజరాత్ నుంచి జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వరకూ విస్తరించి ఉన్న ఆరావళి పర్వత శ్రేణుల సమగ్రతను పరిరక్షించేందుకు, గనుల అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్న సంగతి
తెలిసిందే. విచారణ సందర్భంగా తాత్కాలిక దరఖాస్తుదారుల ప్రవర్తనపై సీజెఐ తీవ్ర అసంతృప్తి చెందారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం




హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. దివంగత నేత రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డికి సభ సంతాపం ప్రకటించింది. మరోవైపు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ
మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు ముట్టడిస్తారనే సమాచారంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. అలాగే అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. దాదాపు వెయ్యి మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ సమావేశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రతిపక్ష నేత కేసీఆర్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కేసీఆర్ వద్దకు రేవంత్‌రెడ్డి వెళ్లి బాగున్నారా అని పలకరించారు. ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ ఆయనకు పలకరించి అభివాదం చేశారు. సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారు.జీహెచ్‌ఎంసీలో ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీల విలీనం, జీహెచ్ఎంసీ పరిధి పెరిగినందున వార్డుల సంఖ్య 150 నుంచి 300కి పెంపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు, తెలంగాణ జీఎస్టీ సవరణ, ఉద్యోగుల హేతుబద్ధీకరణ తదితర అంశాలకు చట్టబద్ధత కల్పించనున్నారు. తొలిరోజు సభ వాయిదా అనంతరం బీఏసీ సమావేశం నిర్వహించనున్నారు. శాసనసభ, మండలి ఎన్నిరోజులపాటు నిర్వహించాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే బీఆర్ఎస్ అధినేత తిరుగుపయనం అయ్యారు. సంతాప తీర్మానాలు ముగిసిన వెంటనే కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. కాగా.. కేసీఆర్ సోమవారం ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎంకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఆపై కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు సభలోకి తీసుకెళ్లారు. కేసీఆర్ వెళ్లిన కాసేపటికే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మిగతా సభ్యులు అందరికంటే ముందుగానే కేసీఆర్ వెళ్లి తన చైర్‌లో కూర్చున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హాల్లోకి రాగానే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. అలాగే సీఎం తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. ఆపై సభ ప్రారంభం కాగానే కొద్దిసేపు మాత్రమే సభలో ఉన్నారు కేసీఆర్. తర్వాత మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు బయటికి

## కనీసం 15రోజులు అసెంబ్లీ సమావేశాలు

ఎన్ని రోజులు జరుగుతుందనే దానిపై ఇంకా పూర్తిస్థాయి స్పష్టత రావాల్సి ఉంది. నదీ జలాల అంశంపై సభలో ఇప్పటికే రాజకీయం వేడెక్కింది. ప్రభుత్వం ఈ అంశంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చేందుకు సిద్ధమవుతుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా తాము కూడా పీపీటీ ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని బీఏసీ సమావేశంలో కోరింది. గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని, ప్రాజెక్టుల వివరాలను ప్రజలకు వివరించేందుకు తమకు కూడా సమాన అవకాశం ఇవ్వాలని హరీష్ రావు కోరారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే బీఏసీలో జరిగిన ఈ చర్చలు చూస్తుంటే, రాబోయే రోజుల్లో సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరేలా కనిపిస్తోంది. వారం రోజుల సమావేశాల్లో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుంది, ప్రతిపక్షం ప్రభుత్వంపై ఎలాంటి అస్త్రాలను ప్రయోగిస్తుందనేది వేచి చూడాలి.

## ఎపిలో ఆర్యవైశ్యులకు రక్షణ ఏదీ

**మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆవేదన**

అమరావతి:ఆర్యవైశ్యులపై ఈ ప్రభుత్వంలో వేధింపులు పెరిగిపోయాయని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. పొదిలిలో అవినాష్ అనే యువకుడుపై ఎస్ఐ రక్తం వచ్చేలా కొట్టాడని, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందితే ఆయన తండ్రి కోటేశ్వర రావును కొట్టారని మండిపడ్డారు. పొదిలి ఎస్ఐపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైశ్యులపై కక్ష్య సాధింపు, పోలీసుల వేధింపులు పెరిగిపోయాయన్నారు. ఈ ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు రక్షణ లేదని వెల్లంపల్లి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పొదిలి ఎస్ఐపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్యులు అంతా ఒక కార్యాచరణతో ముందుకు వెళ్తాం. పిడుగురాళ్ళలో జ్యోతి అనే మహిళపై పోలీస్ స్టేషన్లో బలవంతంగా సంతకాలు తీసుకుని వేధించారు. వైశ్యులపై పోలీస్ వేధింపులు పెరిగిపోయాయి. వ్యాపారస్తులకు, ఆర్యవైశ్యలకు భద్రత కల్పించండి. తిరుమలలో పరిపాలన గాడి తప్పింది.
తిరుమలలో టీడీపీ నేతలు టికెట్లకే పరిమితం అవుతున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామా అంటే కూడా తప్పుడు కేసులు పెడుతున్నారు, వేధింపులకు గురి చేస్తున్నారు. తప్పు చేస్తే శిక్షించండి. తప్పుడు కేసులు పెడితే మా నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పినట్లు 2.నీ చర్యలు తప్పవు' అని మాజీ మంత్రి వెల్లంపల్లి హెచ్చరించారు.

## యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు



హైదరాబాద్:ఇవాళ తెలంగాణ గర్వించదగ్గ రోజు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'ప్రజా ప్రభుత్వం' దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక అద్భుతమైన ప్రయోగానికి శ్రీకారం చుట్టిందని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ ఎలా చేరుతున్నాయో ప్రపంచానికి చాటిచెప్పే బాధ్యతను మన యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో పెట్టాం అన్నారు.తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించిన ఈ 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' కేవలం ఒక పోటీ మాత్రమే కాదు.. ఇది మన యువత మేధస్సుకు, సృజనాత్మకతకు ఒక గొప్ప వేదికన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి, ముఖ్యంగా మారుమూల గ్రామాల నుండి వచ్చిన ఎంట్రీలను చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం రవీంద్ర భారతిలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి... రాష్ట్ర టూరిజం, కల్చరర్,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై విజేతలను ప్రకటించి,అవార్డులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి 3లక్షలు,రెండో బహుమతి 2లక్షలు,మూడో బహుమతి 1లక్ష.. షార్ట్ ఫిల్మ్,బతుకమ్మ వీడియో విభాగాలకు వేరు వేరుగా నగదు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ మీరంతా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక చైతన్యవంతమైన వారధిలా నిలిచారు. పల్లెల్లో ఉన్న అపారమైన ప్రతిభను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి పరిచయం చేయడం సినిమాటోగ్రఫీ మంత్రిగా నాకు ఎంతో గర్వకారణం. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క యంగ్ ఫిల్మ్ మేకర్ కు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. గెలుపొందిన విజేతలకు నా ప్రత్యేక శుభాకాంక్షలు. మీ ప్రయాణం ఇక్కడితో ఆగిపోకూడదు.. తెలంగాణ భవిష్యత్తును మీ కళాత్మక దృష్టితో మరింత గొప్పగా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నానని మంత్రి పేర్కొన్నారు. తాను గతంలో దిల్ రాజు నిర్మించిన బలగం సినిమా చూసాను.. ఇటీవల వచ్చిన 'దండోరా' సినిమా చూసాను..సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చేలా,హృదయానికి దగ్గరయ్యే విధంగా ఉన్నాయి అని అన్నారు. అదేవిధంగా తెలంగాణలో సినిమాలు తీసుకోవడానికి
లోకేషన్స్ పరంగా కూడా టూరిజం డెవలప్మెంట్ చేస్తున్నామని, దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీశైలం మల్లన్న దర్శనానికి ఘాట్ రోడ్డు,అటవీ మార్గాన వెళ్లే బాధలు తప్పించేందుకు 8వేల కోట్లతో మన్ననూర్ - శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నాం. ఇది సినిమా, షార్ట్ ఫిలిమ్స్ కు మంచి లొకేషన్ అవుతుంది' అని అన్నారు. కార్యక్రమంలో ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, :ఎఫ్‌డిసి ఛైర్మన్ సీహెచ్.ప్రియాంక,దర్శకులు హరీష్ శంకర్,తనికెళ్ళ భరణి,దశరథ్,రాహుల్ సిప్లిగంజ్, అశోక్ కుమార్,శ్రీలక్ష్మి,పీ.జీ. విందా ,మంగ్లీ,సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ తోపాటు పెద్ద సంఖ్యలో

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్

హైదరాబాద్: అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎటూ కాకుండా పోయారని విమర్శించారు. వారు ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్ అయ్యాయని స్పష్టం చేశారు. ఫిరాయించిన ఎమ్మెల్యేల స్థానంలో కొత్తవారికి అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. గ్రౌండ్‌లో బీఆర్ఎస్‌కు మంచి పట్టు ఉందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిందని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 40 శాతం ఫలితాలు వచ్చాయని గుర్తుచేశారు. పాలమూరు-రంగారెడ్డి విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి రంధ్రాన్వేషణ వల్ల రాష్ట్రానికే నష్టమని కేటీఆర్ అన్నారు. అనుమతులు దృష్టిలో ఉంచుకుని తాగునీటి పేరుతో పనులు చేశామని చెప్పారు. కేసీఆర్ చిత్తశుద్ధిని కాళేశ్వరం విషయంలో చూడాలన్నారు. మీడియాతో ఇష్టాగోష్ఠిలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి దోపిడీని అడుగడుగునా అడ్డుకుంటున్నందుకే దూషిస్తున్నారు. ఆయన తిట్లు నాకు దీవెనలు. నన్ను తిడితే పడతాను కానీ.. కేసీఆర్‌ను అంటే ఊరుకునేది లేదు. ఆయనకు మంచి పేరు వస్తుందనే పాలమూరు-రంగారెడ్డి పనులు చేయట్లేదు. కాల్వల కోసం పిలిచిన టెండర్లను రేవంత్ ప్రభుత్వం రద్దు చేసింది. గోదావరిలో నీటి హక్కుల కోసమే కాళేశ్వరం అదనపు టీఎంసీ పనులను కేసీఆర్ చేపట్టారని కేటీఆర్ అన్నారు. పార్టీని వదిలి వెళ్లిన నేతలను మళ్లీ తీసుకోవాల్సిన అవసరం లేదన్నది తన అభిప్రాయమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆర్ఎస్‌ను కాదని భాజపాలోకి వెళ్లిన నేతల నియోజకవర్గాల్లో ఎన్ని సర్పంచ్ స్థానాలు గెలిచారో చూశాం కదా! నేతల బలం లేకున్నా మా కార్యకర్తలు సర్పంచ్‌లను గెలిపించుకున్నారు. 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని న్యాయస్థానంలో పోరాడుతున్నాం.. వారితో మాకేం సంబంధం?వారి విషయంలో సీఎం మాటలు విడ్డూరంగా ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల నాటికి, సర్పంచ్ ఎన్నికల నాటికి పరిస్థితులు చాలా మారాయి. అందుకే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టడం లేదు. ఫైనాన్స్ కమిషన్ నిధుల కోసమే తప్పనిసరి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికలు అంటున్నారు. ప్రజల్లో ప్రభుత్వ పరిస్థితి బాగోలేదు. కడియం నా గురించి ఏం మాట్లాడతారు? వాస్తవాలు దాచలేరు కదా! పోచారం ఈ వయసులో ఏం సాధించారు? గౌరవం నిలబెట్టుకోవాలి కదా అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో పలకరించడంపై కేటీఆర్ స్పందించారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ పట్ల తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరికి గౌరవం ఉంది. ముఖ్యమంత్రి సభలో కేసీఆర్‌ను కలిసేంత సంస్కారం ఉంటే చాలు. ఇదే సంస్కారం బయట మాటల్లో ఉంటే బాగుంటుంది. రాజకీయ ప్రత్యర్థులు ఒకరినొకరు పలకరించుకునేంత సానుకుల వాతావరణం ఉంటే మంచిదేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# పోలీసు కమిషనరేట్ లో మార్పులపై ప్రతిపాదనలు ఇవే

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




ప్రస్తుతం రాచకొండ సైబరాబాద్ కమిషనరేట్లలో ఉన్న మహేశ్వరం జోన్, చేవెళ్ల, షాద్‌నగర్ డివిజన్ లు:కొత్తగా ఏర్పాటు చేసే ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్‌లోకి ఫ్యూచర్ సిటీ ప్రాంతంతోపాటు ప్రస్తుతం రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్లలో ఉన్న మహేశ్వరం జోన్, చేవెళ్ల, షాద్‌నగర్ డివిజన్లను చేర్చనున్నారు.ప్రస్తుతం సైబరాబాద్ పరిధిలో ఉన్న రాజేంద్రనగర్, శంషాబాద్ మున్సిపల్ జోన్లు హైదరాబాద్ కమిషనరేట్‌లోకి వెళ్లనున్నాయి. ఈ క్రమంలో అమీన్‌పూర్, పటాన్‌చెరు, ఐడీఏ బొల్లారం ప్రాంతాలను సైబరాబాద్‌లో కలిపే ప్రతిపాదన ఉంది.రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్బీనగర్. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోకి శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ మున్సిపల్ జోన్లు రానున్నాయి.రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి భువనగిరి జోన్ మొత్తాన్ని తీసేసి..పోలీస్ జిల్లాగా మార్చి ఎస్పీ స్థాయి అధికారిని నియమించనున్నట్టు సమాచారం. ఇక నార్త్ జోన్ పరిధిలోని తిరుమలగిరి నుంచి తుకారాంగేట్ ప్రాంతం వరకు, సైబరాబాద్ పరిధిలోని శామీర్‌పేట జీనోమ్ వ్యాలీని రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి చేర్చనున్నారు.ఇక సౌత్, సౌత్‌వెస్ట్ జోన్లను చార్మినార్, గోల్కొండ జోన్‌లుగా..నార్త్ జోన్‌ను సికింద్రాబాద్ జోన్‌గా మార్చేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది.

## వనపర్తి పట్టణంలోని 23 వ వార్డు ప్రజా సమస్యలుపరిష్కరించడానికి నిరంతరం ప్రజల కోసం పనిచేస్తాం.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



23 వార్డులోని బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీలో ఉన్న ఉందే కోటి కౌసల్య అంజి 23 వార్డులో బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది, సింగల్ లైన్ కరెంటుతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు అందుబాటులో 350 కె.వి, 3 త్రీఫేస్ కరెంటు రెండు నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయించడం జరిగింది,117 రేషన్ కార్డులు, ప్రజలకు చేయించడం జరిగింది, 67 పెన్షన్ల గాను వితంతు వికలాంగుల పెన్షన్లు 16 పెన్షన్లు వస్తున్నాయి ప్రస్తుతం, 51 వృద్ధాప్య పెన్షన్ ప్రాసెస్ లో ఉన్నాయి, కేంద్ర ఉచిత ఉజ్వల్ మిషన్ పథకం కింద 54 దరఖాస్తుల గాను 39 రావడం జరిగింది, కేంద్ర ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఫ్రీ సిలిండర్ గ్యాస్ కనెక్షన్ 68 గాను 54 ప్రజలకు అందుబాటులో రావడం జరిగింది ,, మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచితంగా కంటి ఆపరేషన్ గుండె ఆపరేషన్ కు సంబంధించిన దరఖాస్తులు తీసుకోవడం జరిగింది, జమ్మలమగుడికి రోడ్డు రహదారి ఏర్పాటు చేయాలని నిరాహార దీక్ష చేసి మెకానిక్ శీనన్న మద్దతుతో జమ్మలమ్మ తల్లికి రోడ్డు సాధించడం జరిగింది,

# బద్వేల్ లో హిందూ సమ్మేళనం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తియైన సందర్భంగా శత జయంతి ఉత్సవాలు దేశములోని అన్ని జిల్లాలు, మండలాల్లో విశేషంగా జరుపుకుంటున్న సందర్భంగా బద్వేలు సంఘ మండలంలో భాగంగా బద్వేలులోని నెల్లూరు రోడ్డులోని రాఘవేంద్ర గ్రాండ్ కల్యాణ మండపములో హిందూ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ హిందూ సమ్మేళనానికి ప్రముఖ ఆధ్యాత్మిక ప్రసంగీకులు శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామీజీ అచలానంద ఆశ్రమం తోట్లపల్లి నుంచి, ప్రధాన వక్తగా రామిడి జైపాల్ రెడ్డి ఆర్ఎస్ఎస్ జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ ముఖ్యఅతిథిగా ఏపీ ఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్ రెడ్డి ప్రముఖ కాంట్రాక్టర్ మహిళా వక్తగా వెలిగల ధనలక్ష్మి జిల్లా సేవికా సమితి, హిందూ సమ్మేళన కార్యక్రమం అధ్యక్షులుగా పెరుగు వెంకటయ్య , విశిష్ట అతిథిగా బొమ్మన సుబ్బరాయుడు బిజెపి జిల్లా కన్వీనర్ హిందూ సమ్మేళన నిర్వహణ సమితి గౌరవాధ్యక్షులు చెన్నమరాజు రామకోటి రాజు ఆధ్వర్యంలో హిందూ బంధువుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విరజానంద స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హిందూ ధర్మం కోసం ఛత్రపతి శివాజీ లాగా, వివేకానందుడిలాగా ధర్మ పోరాటం చేయాలని, హిందువులందరూ పులులైనప్పటికీ మేకల్లాగా కలిసిపోయి తిరిగుతూ బతుకుతున్నారని వాపోయారు. ప్రస్తుత కాలంలో హిందువులందరూ చైతన్యమై మన ధర్మాన్ని, మతాన్ని ఆలయాల నిర్వహణను ఆలయ భూములను అన్యాకాంతం కాకుండా మన దేశం పూర్వ వైభవ స్థితికి, అఖండ దేశంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా పాటుపడాలని ఇందులో మహిళా మాతృమూర్తులు దేశభక్తులను తయారు చేసే సంకల్పం తీసుకోవాలని అందరితో కలసి ఆర్ఎస్ఎస్ కోసం సంఘం కోసం తమ పిల్లలను శిక్షణ కోసం పంపిస్తామని ప్రమాణం చేపించారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని ఇందులో ఎంతోమంది తన జీవితం కాలం సేవ చేసేందుకు ముందుకు వచ్చారని ఎంతో సేవాభావంతో దేశ కార్యం కోసం మనసా, వాచా, కర్మణా పనిచేస్తూ దేశ సేవలో తరిస్తున్నారని తెలియజేశారు. బద్వేల్ లోని ప్రతి కుటుంబం నుంచి ఒకరు ఆర్ఎస్ఎస్ శిక్షణ కొరకు పంపించాలని పిలుపునిచ్చారు.

## బద్వేలు నియోజకవర్గంలో భారీ స్థాయిలో హిందూ సమ్మేళనం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



భారీ స్థాయి లో జరిగిన హిందూ సమ్మేళనం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ )100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందువులలో ఉన్న అనైక్యతను, కుల భేదాలను, కుల వివక్షతను పోగొట్టి, సుసంఘటితం చేయడమే లక్ష్యంగా దేశ వ్యాప్తంగా ప్రతి ఆరు లేక ఏడు పంచాయతీ లకు కలిపి ఒకచోట హిందూ సమ్మేళన కార్యక్రమాలు భారీ ఎత్తున జరిగాయి ఈ కార్యక్రమంలో బద్వేలు మాజీ ఎమ్మెల్యే శ్రీశ్రీశ్రీ శివరామానంద సరస్వతి ప్రసంగించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పోరుమామిళ్ల ప్రాంతం ప్రజలు సుమారు 4000 మంది పాల్గొన్న ఈ కార్యక్రమం లో వక్తలు మాట్లాడుతూసమాజంలో మార్పుకోసం సామాజిక సమరసత, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రభోదనము, స్వదేశీజీవన విధానము, పౌర విధులను కలిపి పంచ పరివర్తనను సమాజానికి అర్థం చేయించడం జరుగుతుంది.ప్రజా సంఘాలు. కోలాటం బృంధాలు అనేక మంది హిందూ దేవుళ్ళు, భరతమాత వేశాధారణ లతో పోరుమామిళ్ల పట్టణం పులకించిపోయింది అందులో భాగంగా మన పోరుమామిళ్ల ఉపమండలానికి సంబంధించిన హిందూ సమ్మేళనం పోరుమామిళ్ల పట్టణంలో అంగరంగవైభవంగా జరిగింది మొదటగా మల్లకతవ ఆంజనేయస్వామి గుడి దగ్గరనుండి 100మంది విద్యార్థులు భరతమాత వేషధారణలో, సీతారామలక్ష్మణులు, పరమ శివుడు, ఛత్రపతి శివాజీ రాణి రుద్రమదేవి, స్వామి వివేకానంద, ఝాన్సీ లక్ష్మీ బాయి వంటి వారి వేషధారణలతో, 20 కోలాట బృందాలతో పట్టణ పుర ప్రముఖులు, చుట్టుపక్కల గ్రామాలనుండి వచ్చిన హిందూ బంధువులతో, పోరుమామిళ్ల చరిత్రలో కని విని ఎరుగని రీతిలో భారీ శోభాయాత్ర పద్మావతి కళ్యానమండపం వరకు సాగింది. అనంతరం పద్మావతి కళ్యాన మండపంలో హైందవ సమ్మేళన సభ జరిగినది, ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయితీ పారిశుధ్య కార్మికులకు సన్మానం చెయ్యడము జరిగింది.కార్యక్రమం అనంతరం విందు భోజనాలు చేసి అందరూ ఆనందంగా తమ గ్రామాలకు చేరుకోవడం జరిగింది.

# రాజకీయ కుట్రలతోనే రాయచోటికి అన్యాయం

**రాయచోటి, డిసెంబర్ 29: (ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లాలోని రాయచోటి జిల్లా కేంద్రాన్ని రాజకీయ కుట్రలతో నే మదనపల్లెకు మార్చడం దుర్మార్గమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. సోమవారం వాయిచోటిలో శ్రీకాంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అన్నమయ్య జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు మధ్య కేంద్ర బిందువుగా రాయచోటిని జిల్లా కేంద్రముగా గత వైసీపీకి ప్రభుత్వంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తూర్పు వైపున ఉన్న కోడూరు రాజంపేట నియోజకవర్గం పడమర వైపు ఉన్న మదనపల్లె పీలేరు తంబళ్లపల్లె నియోజకవర్గాలకు సమాన దూరంలో ఉన్న రాయచోటి జిల్లా కేంద్రంగా అందరికీ అనుకూలంగా ఆమోదయోగ్యంగా ఉండేదని వివరించారు. అయితే ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలతో కేవలం కుటిల రాజకీయాల కోసం రాయచోటిని జిల్లా కేంద్రంగా తప్పించి మదనపల్లెలో జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడం సహేతుకం కాదనిమండిపడ్డారు .రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు నాయుడు రాజకీయ నిర్ణయంతో భవిష్యత్తులో తీవ్ర పరిణామాలును ఎదుర్కొంటారన్నారు.ఈ ప్రాంత మనోభావాలును అర్థం చేసుకోకుండా , స్వార్థంతో రాయచోటి జిల్లా కేంద్రాన్ని తీసేయడంలో కేవలం రాజకీయ కారణమే కనపడుతోందన్నారు.మీ స్వార్థం కోసం చరిత్రలో ఎప్పుడూ ఎక్కడా ఏ జిల్లా కేంద్రమూ రద్దు కాలేదన్నారు.మొదటి సారి ఈ జిల్లా కేంద్రాన్ని తీసేస్తురన్నారు. ఉన్న రాయచోటి జిల్లా కేంద్రాన్ని రద్దు చేసి మమ్ములను తీవ్ర ఆవేదనకు గురి చేస్తున్నారన్నారు. మా ఆవేదనను రికార్డు మూలంగా వెలిబుచ్చినా మీ నిర్ణయం మీరు తీసుకున్నారు..ఈ జిల్లా కేంద్రాన్ని యథాతథంగా కొనసాగించకుంటే నేను ప్రాణ త్యాగానికైనా సిద్ధం.. లేదు మీరు రాజకీయ పరంగా నిర్ణయం తీసుకున్నారు కాబట్టి రాజకీయంగా పైచేయిగా ఉండాలని ఆలోచనలు చేస్తున్నారు కాబట్టి జిల్లా కేంద్రాన్ని యథాతథంగా కొనసాగిస్తారంటే మీకు రాజకీయంగా మేలు జరుగుతుందంటే నేను రాజకీయాలకు కూడా స్వస్తి పలకడానికి సిద్ధమని తెలుపుచున్నాను. నేను ఇంతకన్నా ఈ ప్రాంత వాసిగా చేయగలిగిందేమీ లేదన్నారు. మీరు తీసుకున్నది రాజకీయ నిర్ణయం కాబట్టి ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లా కేంద్ర కుట్రలపై నేను ముందు నుంచే చెప్తున్నా..లి జిల్లా కేంద్రంపై కుట్ర పన్ను చున్నారని నేను చాలా కాలంగా చెప్పుచున్నానని, జిల్లా కేంద్రాన్ని యథాతథంగా కొనసాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పూర్తి వివరాలుతో లేఖ సమర్పించా మని, జిల్లా కలెక్టర్ ను కలసి మా ఆవేదనను వెలిబుచ్చామన్నారు.జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సిద్ధమై పోయాయని,తగిన మౌలిక వసతులు సమకూరాయని, కలెక్టర్ బంగ్లా కూడా సిద్ధమైందని ఇటువంటి పరిస్థితుల్లో జిల్లా కేంద్రాన్ని విభజిస్తే మా మనుగడ వుండదూ అని నా ఆవేదనను వెలిబుచ్చానన్నారు. ఈ ప్రాంత మేధావులు, విద్యావంతులుకు కూడా జిల్లా కేంద్రం నిలబెట్టడం కోసం మీ వంతు ప్రయత్నం చేయండి అని కూడా పిలుపు నిచ్చానన్నారు. విభజన వద్దనుకున్నటువంటి మాకు, విభజన జరిగితే మా మనుగడ ఉండదు అని మేము ఏదైతే ఆలోచన మాకు కలిగిందో, అదే మీరు ముందునుంచి లోలోపల ఆలోచనలు చేసుకుంటూ ఈ రోజు రాయచోటి జిల్లా కేంద్రాన్ని రద్దు చేసే విధంగా క్యాబినెట్ లో నిర్ణయం తీసుకోనున్నట్లు మాకు పూర్తి సమాచారం ఉందన్నారు.స్వార్థపూరిత నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి.గతంలో రాష్ట్రం విడిపోయేటప్పుడు ఆఖరి బంతి ఉంది అని ఒకాయన రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తే, ఈ రోజు మందబలం ఉంది అనేటటువంటి కొంతమంది వ్యవహరించిన తీరుతో ప్రజా స్వామ్య పరంగా గళంగా వినిపించలేని పరిస్థితులు సృష్టించి నిర్దాక్షిణ్యంగా ఈ ప్రాంత ప్రజలను ఆవేదనకు గురి చేస్తున్నారన్నారు.ఏ రోజూ తాను పదవుల కోసం అర్రులు చాసలేదన్నారు. ఈ ప్రాంతానికి చేయాల్సిన పనులు గురించి ఆలోచనలు చేసేవారమన్నారు. దాన్ని పెడార్థాలు తీసి, చేసేటటువంటి మంచిని ప్రజలకు చేరనీయకుండా, మంచిని చేసే ఆలోచనలు మీరు చేయలేక, ఈ రోజు రాయచోటి ప్రాంతాన్ని అస్థిర పరుస్తున్నార న్నారు. ఇంతకన్నా ఫైనల్ గా మీకు చెప్పేదేమీ లేదన్నారు.జిల్లా కేంద్రం కోసం నేను ప్రాణత్యాగం చేసేందుకైనా సిద్ధం అని చెప్పుచున్నా మీరు రాజకీయంగా నిర్ణయం తీసుకున్నందున మీకు స్పందించే గుణం ఉండదన్నారు.ఈ జిల్లాను యథాతథంగా కొనసాగిస్తారంటే నేను రాజకీయలకు పూర్తిగా శాస్వితంగా దూరమవుతానన్నారు.మీ స్వార్థ పూరిత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు.నష్టం చేస్తున్న ,అస్థిర పరుస్తున్న ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం పదింతల కసి,పట్టుదలతో ప్రాణం ఉన్నంతవరకూ పని చేసి తోడుగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు.మీరు తీసుకుంటున్న నిర్ణయం నెలలోనూ..ఏడాది లోనూ మాసి పోయేది కాదని, జీవితాంతం, భవిష్యత్తు తరాలకు మీరు చేసిన నష్టాన్ని ఈ ప్రాంత ప్రజలు గుర్తుకు పెట్టుకుంటారన్నారు. ఇప్పటికైనా మీ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని ఆయన కోరారు .మేమంతా ఇంకా రోడ్డుకు ఎక్కలేదన్నారు. రాజకీయ నిర్ణయం తీసుకున్నందున ఇప్పటికీ సమయం ఉందన్నారు. ఈ రోజున ఈ ప్రాంతానికి నష్టం కలగకుండా ఖచ్చితంగా మంచి నిర్ణయం తీసుకుని అన్నమయ్య జిల్లాను యథాతథంగా కొనసాగిస్తారని ఆశిస్తున్నామన్నారు. లేదంటే ప్రజల నిర్ణయం మేరకు పోరాటాలును ఉదృతం చేస్తామన్నారు. తాము రాయచోటిని ఎన్నో రంగాలలో అభివృద్ధి చేశామన్నారు.ఆర్ డి ఓ, డి ఎస్ పి కార్యాలయాలు లేని ఈ ప్రాంతాన్ని ఆ రెండింటి తో పాటు జిల్లా కేంద్రం చేశామన్నారు.ఎన్నికల హామీని చంద్రబాబు నాయుడు నిలబెట్టుకోవాలి..ఎన్నికలలో తాను ఓటమి చెందినా పోలింగ్ కేంద్రం నుంచి బయటకు వచ్చి నేను ఓడిపోయినా పర్వాలేదని, ఈ రోజు రాయచోటి జిల్లా కేంద్రంలో అనతి కాలంలో జిల్లాలోని అన్ని నియోజక వర్గాలకు సంబంధించిన శాసన సభ్యుల ఎన్నికల కౌంటింగ్ ఇక్కడే జరగడం, పార్లమెంటు సభ్యుడి నామినేషన్ దరఖాస్తులు రాయచోటి కలెక్టరేట్ లో చేయడం , మొత్తం జిల్లా యంత్రాంగం అంతా రాయచోటి లో ఉండడం అంటే అది జిల్లా కేంద్రం అవ్వబట్టేనని సాధ్యపడిందని, అనతి కాలంలోనే జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి చేసి చూపించామన్న గర్వమే మిగిలిందన్నారు. నేను ఓడిపోయినా, మా పార్టీ ఓడిపోయినా మీ పార్టీ అధికారం లోకి రావడం జిల్లా పోదు, జిల్లా కేంద్రం ఉంటుందని ఆశించామన్నారు. కానీ కుట్రలు చేయడం బాధాకరమన్నారు.ఎన్నికల ముందర బహిరంగ సమయంలో రాయచోటి జిల్లా కేంద్రం ఉంటుందని మీరు మాట ఇచ్చి, మోసం చేశారన్నారు.4 సార్లు ముఖ్యమంత్రిగా ,17 సంవత్సరాల అనుభవఉన్న ముఖ్యమంత్రి గా మీరు ఈ ప్రాంతానికి ఎటువంటి మేలు చేయకపోగా, మేము కష్టపడి సాధించుకున్న రాయచోటి జిల్లా కేంద్రాన్ని తీసేయడం ఎంతవరకు సమంజసమన్నారు.జిల్లాను విభజించేది మీరే..విభజన అయిన తరువాత ప్రశ్నించకుండా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించేది మీరే.. జిల్లా కేంద్రం పోవడానికి కారకులు మీరే..ఇప్పుడు ధర్నాలు, ర్యాలీలుకు,బంద్ లకు పిలుపునిచ్చేది మీరే ఇది చూసి ప్రజలు స్ఫూర్తిని కోల్పోవుచున్నారని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ఉపాధ్యాయులేమైనా యంత్రాలా !

## కమిషనర్ వైఖరిలో మార్పు రాకపోతే పోరాటం తప్పదు.

## యుటిఎఫ్ జిల్లా శాఖ హెచ్చరిక.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఉపాధ్యాయులను యంత్రాలుగా భావిస్తూ, నిరంతరం బోధనేతర కార్యక్రమాలతో విద్యా బోధనకు దూరం చేస్తూ వేధింపులకు గురిచేయడాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు.ఆదివారం ఉదయం కడప యుటిఎఫ్ భవన్ నందు జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విద్యాశక్తి పేరుతో వందరోజుల ప్రణాళిక రూపొందించి, పండుగలు మరియు సెలవు దినాలలో పనిచేయమనడం, పదవ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు పరీక్ష నిర్వహించి, అదే రోజు సాయంత్రానికల్లా మార్కులు ఆన్లైన్లో నమోదు చేయాలని ఒత్తిడి చేయడం సరైనది కాదన్నారు. విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను వేధించడమే పనిగా పెట్టుకుని వెబెక్స్ మీటింగ్ ల ద్వారా ఎంఈఓలు, డివైఇఓ లు, డిఈఓ లపై ఒత్తిడి తెచ్చి తీవ్ర పదజాలంతో దుర్భాషలాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముస్తాబు కార్యక్రమం పేరుతో ఉపాధ్యాయులపై మరింత ఒత్తిడి పెంచుతూ వేధింపులకు గురిచేయటం తగదన్నారు. విద్యార్థులను పాఠశాలకు సిద్ధపరిచి పంపే బాధ్యతల నుండి తల్లిదండ్రులను మినహాయించి, ఉపాధ్యాయులకు ఆ బాధ్యత అప్పజెప్పడమేంటని వారు ప్రశ్నించారు. పాఠశాలకు విద్యార్థులకు సంబంధించిన బోధనను మినహాయించి మిగిలిన అన్ని పనులు ఉపాధ్యాయులే చేయాలనడం, తల్లిదండ్రుల కనీస బాధ్యతలను ఉపాధ్యాయులే నిర్వర్తించాలని కమిషనర్ ఉత్తర్వులు ఇవ్వడం సబబు కాదన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉపాధ్యాయులకు తగినంత సమయం కేటాయించి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించే ప్రణాళిక రూపొందించాలి కానీ ముస్తాబు, బోధనేతర పనుల ద్వారా ఉపాధ్యాయుల బోధన సమయాన్ని హరించే విధంగా ప్రణాళికలు రూపొందించడం వెనుక ప్రభుత్వ విద్యా రంగాన్ని పతనావస్థకు తీసుకు వెళ్లే ఆలోచన ఉన్నట్లు భావించవలసి వస్తుందని తెలిపారు. ఉపాధ్యాయుల పట్ల, విద్యా శాఖలో పనిచేస్తున్న అధికారుల పట్ల మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ను తలదన్నేలా ప్రస్తుత కమిషనర్ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. విద్యాశాఖ కమిషనర్ దుందుడుకు వైఖరి పట్ల మంత్రి నారా లోకేష్ మరియు ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని, లేకపోతే భవిష్యత్తులో గత ప్రభుత్వానికి జరిగిన నష్టమే ఈ ప్రభుత్వానికి తప్పక జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించి విద్యారంగంలో జరుగుతున్న పరిణామాలపై చర్చించాలని కోరారు. విద్యా శాఖ కమిషనర్ వైఖరిలో మార్పు రాకపోతే భవిష్యత్తులో యుటిఎఫ్ పోరాటాలకు సిద్ధమవుతుందని తెలిపారు.కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్.నాగార్జున రెడ్డి, జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, వివిధ విభాగాల కన్వీనర్లు పాల్గొన్నారు.

## వనపర్తి నియోజకవర్గం ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం. వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ప్రజా సమస్యల పరిష్కారమే మేఘన్న లక్ష్యం.పలు సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి,శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన,తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో,వనపర్తి. నియోజకవర్గంలోనీ పలు.సమస్యలపై.మాట్లాడిన శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి మండలం నాగవరం, రాజనగరం గ్రామ శివారులలోని రెవిన్యూ భూములకు సంబంధించిన కొన్ని సర్వేనెంబర్లు పొరపాటున దేవాదాయ భూములుగా నమోదై ఉన్నాయి వాటిపై దేవాదాయ మరియు రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్త సమావేశ నిర్వహించి సమస్య పరిష్కరించాలని కోరారు.వనపర్తి బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన సమస్య సైతం ఈ రెండు శాఖల మధ్యనే నెలకొని ఉంది దాన్ని కూడా వెంటనే పరిష్కరించాలని కోరారు.ఖాన్ చెరువు నిర్మాణానికి సంబంధించిన 600 మీటర్ల పొడవు కాలువ నిర్మాణం సైతం ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం ఆగి ఉందని వెంటనే దానిపై దృష్టి సారించి క్లియర్ చేయించారని ఆయన కోరారు.ఆముదాల బండ తండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల సమస్య, పంచాయతీరాజ్ శాఖ రోడ్ల నిర్మాణం, రెన్యువల్ సమస్యల పరిష్కారం గురించి.పెబ్బేరు మండల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, పెబ్బేరు సంత కు సంబంధించిన ఫైల్స్ ప్రభుత్వం వద్ద ఉన్నాయని వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు.వనపర్తి పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పట్టణానికి 50 కోట్ల రూపాయలను మంజూరు చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.. గొల్లపల్లి రిజర్వాయర్ మరియు బుద్ధారం స్టేజ్ 2 రిజర్వాయర్ దాంతోపాటు ఖిల్లా ఘనపురంలోని గణప సముద్రం రిజర్వాయర్ ఏర్పాటులో భూములు పాల్గొని రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు.సమావేశం ఏదైనా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా. ముందుకెళ్లడమే మేఘన్న లక్ష్యం.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

## అభివృద్ధి చేయమంటే ఆదం పాతాళానికి తోడేస్తున్నారు.


**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సర్పంచ్ తీర్మానానికి విరుద్ధంగా మట్టి తవ్వకాలు సర్పంచ్ పెద్ది రమణయ్య.సిరివెళ్ల మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో అధికారుల తీర్మానం లెటర్లు గ్రామస్తులకు శాపంగా మారాయి. అభివృద్ధి కోసం చేస్తున్న తీర్మానాలు రహదారులను అదంపాతాళాలకి తోడేస్తున్నాయి. తీర్మానాలలో ఒకటి ఉంటే క్షేత్రస్థాయిలో మరోరకంగా త్రవ్వకాలు జరుపుతున్నారని మహదేవపురం గ్రామపంచాయతీ సర్పంచ్ పెద్ది రమణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ సర్పంచ్ ఇరువురు రహదారి అభివృద్ధి కోసం తీర్మాణం చేసినట్టు సర్పంచ్ తెలిపారు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు రాత్రుళ్ళు వచ్చి జెసిబి యంత్రాలు టిప్పర్లతో విలువైన మట్టిని తోడేస్తూ పూర్వం నుండి ఉన్న రహదారిని ధ్వంసం చేస్తున్నారని పెద్ది రమణయ్య లిఖితపూర్వకంగా అధికారులకు తెలియజేశారు. గ్రామ ప్రజలందరికీ సంబంధించిన పోలేరమ్మ రస్తాను మట్టి వ్యాపారుల అక్రమ రవాణా దారుల నుండి రక్షించాల్సిన అవసరం అధికారులపై ఎంతైనా ఉందని సర్పంచ్ పెద్ది రమణయ్య తీర్మానం ద్వారా పేర్కొన్నారు. పోలీస్, మైనింగ్, రెవెన్యూ పంచాయతీరాజ్ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు తక్షణమే స్పందించి పూర్వం నుండి ఉన్న పోలేరమ్మ రస్తాను తోడేస్తున్న మట్టి వ్యాపారులపై చర్యలు తీసుకొని జెసిబి యంత్రాలను టిప్పర్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి న్యాయం చేయాలని సర్పంచ్ పెద్ది రమణయ్య కోరారు.

## చలికి వణుకుతూ..ఎండకి ఎండుతూ...వానకి తడుస్తూ....

**ఉదయం న్యూస్**



రోగులుగా మారుతున్న రోగి సహాయకులుఏ రోగి అయినా ఒక్కరే ఆసుపత్రికి రాలేరు కాబట్టి ఎవరో ఒకరి సాయంతో రావడం సహజం. వారిని రోగి సహాయకులుగా సంబోధిస్తారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అలా రోగికి సాయంగా వచ్చేవారి పరిస్థితి అత్యంత దుర్భరంగా మారింది. జీజీహెచ్‌లో రోగి సహాయకుల భద్రతను సంబంధిత అధికారులు పూర్తిగా గాలికి వదిలేశారు. రోగి సహాయకులకు కనీస ఏర్పాట్లు చేయడంలో ఆసుపత్రి అధికారులు విఫలమయ్యారు. దీంతో ఎక్కడపడితే అక్కడ కూర్చోవడం.. అక్కడే తమ బ్యాగులు పెట్టుకుని నిద్ర పోవడం.. నిత్యకృత్యంగా మారింది. ఇదే అదునుగా భావించిన దొంగలు రోగి సహాయకుల వద్ద తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తూ బెంబేలెత్తిస్తున్నారు. రోజూ పదుల సంఖ్యలో సెల్ ఫోన్లు చోరీకి గురవుతున్నాయని.. ఎవరికి చెప్పుకోవాలో కూడా దిక్కు తోచడం లేదని.. వారు ఆరోపిస్తున్నారు.ఇదంతా ఒక ఎత్తు అయితే ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ.. చలికి వణుకుతూ.. రోగి సహాయకులుగా వచ్చిన తాము కూడా రోగాల బారిన పడుతున్నామని పలువురు వాపోతున్నారు. మారువేషాల్లో తిరిగే సూపరింటెండెంట్ గారు తమ భద్రతపై కూడా కాస్త శ్రద్ధ వహించాలని వేడుకొంటున్నారు.

## ప్రపంచవ్యాప్తంగా హిందువుల భద్రతకు చర్యలు తీసుకోవాలి



కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కసిం వలి


**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో గత కొన్ని రోజుల నుండి బంగ్లాదేశ్‌లో హిందూ సోదరులపై అతి దారుణమైన, కిరాతకమైన దాడులు జరిగాయని, నడిరోడ్డుపై చితకబాది హత్య చేయడం అత్యంత బాధాకరమని ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కాసిం వలి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఏ దేశంలో ఉన్నా హిందువులు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, ముఖ్యంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. బంగ్లాదేశ్‌లో జరిగిన ఈ ఘటనపై ఇప్పటివరకు ప్రధాని గానీ, కేంద్ర మంత్రులు గానీ స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఒకవైపు రాజకీయ ప్రయోజనాల కోసం ఇతర దేశాలకు ప్రత్యేక ప్యాకేజీలు, వసతులు కల్పిస్తున్న కేంద్ర ప్రభుత్వం, మరోవైపు హిందువులపై జరుగుతున్న దాడుల విషయంలో మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తోందని ఆరోపించారు. దేశంలో మైనారిటీలపై జరిగే ఘటనలపై మౌనం వహిస్తూ, విదేశాల్లో హిందువులపై జరుగుతున్న హింసపై కూడా ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నించారు. ప్రజలు దీని గురించి ఆలోచించాలని గమనించాలని కోరారు. బాంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు జరుగుతున్నప్పటికీ, ఆ దేశ రాజకీయ నాయకులకు భారత్‌లో భద్రత కల్పించడం రాచమర్యాదలు చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. హిందువుల రక్తం కారుతున్నప్పుడు స్పందించని కేంద్ర ప్రభుత్వం, రాజకీయ, దౌత్య ప్రయోజనాల కోసం మాత్రం అదే దేశాల నేతలకు గౌరవాలు కల్పించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని దేశాలతో చర్చలు జరిపి, హిందువులు, భారతీయులు మాత్రమే కాకుండా ఏ మతానికి చెందిన వారైనా సురక్షితంగా జీవించేలా చర్యలు తీసుకోవాలని ప్రధాని మోడీకి ఆయన విజ్ఞప్తి చేశారు. బంగ్లాదేశ్‌లోనే కాకుండా ప్రపంచంలోని ఏ దేశంలోనైనా హిందువులకు ఇబ్బందులు కలగకుండా కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు వై%×% జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు షబ్బీర్, నరసప్ప, ఆసిఫ్,రఫిక్,అజయ్,తదితరులు పాల్గొన్నారు.

## చుక్కలు భూమి ఉన్న రైతులు దరఖాస్తులు చేసుకోవాలని తాసిల్దార్ నిజాముద్దీన్...

**హొలగుంద ఉదయం న్యూస్**




మండల పరిధిలో చుక్కల భూమి ఉన్నవారు రైతులు దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దార్ నిజాముద్దీన్ ప్రభుత్వం కేటాయించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు రైతులు మార్లమడికి వన్నూరు ముద్దటమాగి నాగరకనివి గ్రామంలో రైతులు 3 అర్జీలు వచ్చినట్టు సోమవారం చుక్కలు జాబితా నుంచి తొలగించాలంటూ దరఖాస్తులు చేసుకున్నారు రెవిన్యూ సిబ్బంది ద్వారా వివరించి పరిష్కరిస్తామని తాసిల్దార్ నిజాముద్దీన్ అన్నారు. భూములు తగిన ఆధారతో సమర్పిస్తే విచారణకు ఎంతో సహాయపడుతుందని అలాగే ప్రత్యేక భూ పరిష్కారం శిబిరంలో సీనియర్ అసిస్టెంట్ మహేష్ గౌడ. వీఆర్వో ప్రహల్లా సూర ఆంజనేయులు రైతులు పాల్గొన్నారు.

## జనవరి 10న కర్నూల్ లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి.

### దేవనకొండలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం..

### మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దు చేసి కొత్త చట్టం ముసుగులో పేదల కడుపులు కాల్చే కుట్రలను సహించేది లేదు

### ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్.నబిరసూల్ డిమాండ్..




**ఉదయం న్యూస్ దేవనకొండ డిసెంబర్ 29**

"మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని" రద్దుచేసి కొత్త చట్టం లి"వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్" అనే బిల్లును తీసుకువచ్చి పేదల కడుపులు కాల్చే కుట్రలకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతున్నదని ఈ చర్యను తీవ్రంగా పరిగణిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నబిరసూల్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే. మద్దిలేటి శెట్టి లు హెచ్చరించారు. సోమవారం దేవనకొండ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు మెరుగైన పరిస్థితులు ఉన్నాయని, 20 సంవత్సరాల కిందట ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని బీజేపీ ప్రభుత్వం చెప్పడం చాలా దుర్మార్గమని వారు తీవ్రంగా మండిపడ్డారు. కొత్త చట్టాన్ని తీసుకురావడం వెనుక,రాను రాను ఎత్తివేసే దిశగా మోడీ ప్రభుత్వం పునుకున్నదన్నారు. రాష్ట్రాలపై పెను భారం మోపే విధంగా 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు పెట్టాలని చెప్పడం చూస్తుంటే వలసలు, ఆకలి చావులకు తెర లేపినట్లేనన్నారు.ఇప్పటికీ రాయలసీమ తోపాటు ఇతర జిల్లాల్లో వ్యవసాయ కూలీలు, పేదలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని, ఇంకా వలసలు తీవ్రమయ్యే పరిస్థితులు లేకపోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తెస్తున్న కొత్త చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రమైన ఆర్థిక భారం కూడా పడుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి లు కూడా ఉపాధి కూలీల పట్ల ఉదాసీనత కనపరుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వలసలు రాష్ట్రములో తీవ్రంగా వున్నా పనులు పెట్టడం లేదన్నారు. కర్నూలు జిల్లా పడమటి ప్రాంత వ్యవసాయ కూలీలు ఇళ్లకు తాళాలు వేసి చదువుకునే పిల్లలను సైతం వారి వెంట తీసుకెళ్లారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి చేసిన పనికి డబ్బులు ఇవ్వలేదన్నారు. జనవరి 10 వ తేదీన ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని, జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, 200 పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో లిరాష్ట్ర సదస్సు కర్నూలు లోని జెడ్.పి హాల్ నందు ఏర్పాటు చేశామని

ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎమ్.నరసరావు, కందప్ప, కృష్ణ, వీరాంజి, ప్రసాద్, భాస్కర్, కోదండ, అనుమప్ప, తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం.

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి డిసెంబర్ 29**

ఏర్పేడు మండలం కందాడు పంచాయతీ లో, జనసేన నాయకులు జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జనసేన పార్టీ క్రియాశీల సభ్యులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కారిక్రమం లో పాల్గొన్న శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ జనసేన పార్టీ భవిష్యత్తులో మరింత బలపడేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై విలువైన సూచనలు అందించారు. మండలంలోని ప్రతి పంచాయతీలో ఇలాంటి సమావేశాలు నిర్వహించి కార్యకర్తలకు మరింత చేరువై, వారికి భరోసా ఇస్తూ జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చెయ్యాలన్నారుపార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు సభ్యులు దండి రాఘవయ్య, కుమార్, పసుపులేటి నవీన్,చిరంజీవి, ఏర్పేడు మండల నాయకులు సురేంద్ర, దిలీప్, వంశీ, మునయ్య, రాజశేఖర్, జమున తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి??




**ఉదయం న్యూస్ సి. బెలగల్ డిసెంబర్ 29**

నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని సి.బెలగల్ ఎస్సై యు వేణుగోపాల్ రాజు సోమవారంఒక ప్రకటనలో తెలియజేశారు. డిసెంబర్ 31వ అర్ధరాత్రి నుంచి ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా డీజేలు టపాసులు, నిషేధించబడినవి యువత మద్యం మత్తులో వాహనాలు నడపడం రహదారులను బ్లాక్ చేసి వేడుకలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సైలెన్సర్లను తీసి వాహనాలను నడిపితే వాహనాలు సీజ్ అయ్యేవిధంగా కఠిన చర్యల తప్పవు. ముఖ్యంగా యువత యొక్క తల్లిదండ్రులు రాత్రి వేళల్లో వారి యొక్క పిల్లలు ఎక్కడున్నారనే విషయాన్ని గ్రహించి వారిని బయట తిరగకుండా చూసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులకుసూచించారు.

## కెసిఆర్ మాటలకు చింతకాయలు రాలేనా ?

మాటలకు చింతకాయలు రాలుతాయా అంటే..రాలుతయానే అంటారు మాజీ సిఎం కెసిఆర్. ఎందుకంటే ఆయన మాటలతోనే పదేళ్లపాటు ఓట్లు రాల్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ అదే ప్రయోగానికి సిద్ధం అవుతు న్నారు. రెండేళ్లుగా ఫాంహౌజ్‌కే పరిమితమైన కేసీఆర్ ఇకపై తోలు తీయడానికి తానే స్వయంగా రంగం లోకి దిగబోతున్నట్టు ప్రకటించడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఇంతకాలం విపక్షనేతగా ఆయన విఫలం అయ్యారు. తోలు తీయడానికి ముందు గత 9 ఏళ్ల పాపాల గురించి ప్రశ్నిస్తున్న వారికి సమాధానం చెప్పివుంటే హుందాగా ఉండేది. ధరణి,ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అక్రమాలు, ఇ- కార్ రేసింగ్ తదిరఅ వినతి కేసులు చాలానే ఉన్నాయి. వీటికి సమాధానం చెప్పడం లేదు. పైగా కెసిఆర్ కొడుకు లొట్టపీసు కేసులని బెదిరింపులకు దిగారు. ఏతావాతా రాజకీయ నేతల భాష జుగప్సాకరంగా మారింది. ఉన్నట్టుండి తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ సెంటిమెంటును రగిలించడానికి కేసీఆర్ ప్రయత్నించడం కేవలం రాజకీయంగా మళ్లీ పట్టు సాధించేందుకే తప్ప మరోటి కాదు. మళ్లీ నీళ్లు,నిధులు, నియామకాలు అంటూ నినదిస్తానని ప్రకటించినట్లు సమాచారం. తెలంగాణ ఏర్పడి పన్నెండేళ్ల తరవాత ఇంకా తెలంగాణ సెంటిమెంట్‌తో ఆడుకునే వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలి. తెలంగాణపై బీఆర్ఎస్‌కు మాత్రమే పెటెంట్ ఉన్నట్లుగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. తమ హయాంలో పదేళ్ల మోసాలపై మాత్రం మాట్లాడడం లేదు. ఇదంతా కేవలం రాజకీయ డ్రామా అని మాత్రం ప్రజలకు కూడా తెలుసు. వరుస ఓటములతో బిఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. కంటోన్మెంట్,జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఓటమితో పాటు, పంచాయితీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఆధిక్యం చాటింది. దీంతో ఇక కెటిఆర్‌తో లాభం లేదనుకున్నాడేమో ..కెసిఆర్ స్వయంగా రంగంలోకి దిగుతానని ప్రకటించారు. గతకొంతకాలంగా బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు ఇదే ప్రకటిస్తూ వస్తున్నారు. మరోవైపు కూతురు కవిత జనంజాగృతి బాటతో బిఆర్ఎస్ నాటి పాలనా వైఫల్యాలను తూర్పారాబడుతున్నారు. ఆనాడు జరిగిన తప్పిదాలకు క్షమాపణలు కోరుతున్నారు. అభివృద్ధి, బంగారు తెలంగాణ పేరుతో జరిగిన ప్రచారమంతా డొల్ల అని ఆమె కళ్లముందే కనిపిస్తుంటే.. వలపోస్తున్నారు. ఇప్పటి వరకు ఎన్నికలు ఎప్పుడు జరిగినా తాము అధికారంలోకి వచ్చినట్టేనని భారత రాష్ట్ర సమితి నాయకులు కలలుకంటూ వచ్చారు. గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. అధికార కోల్పోయాక జరిగిన తర్వాత వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం, సర్పంచ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించడంతో సిఎం రేవంత్ రెడ్డి రెట్టించిన ఉత్సాహంతో కెసిఆర్‌పై విరుచుకు పడుతున్నారు. అసెంబ్లీకి రా తేల్చుకుందామని, చర్చిద్దామని సవాళ్లు విసరుతున్నారు. ఇప్పుడు కూడా మౌనంగా ఉంటే బాగండ దనో ఏమో కెసిఆర్ ..సై అంటూ సవాళ్లు విసిరారు. అందుకే కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను రేవంత్‌రెడ్డి వదులుకోవడానికి సిద్ధపడడం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని సరికొత్త వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. చంద్రబాబుతో కుమ్మక్కయి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు ద్రోహం చేస్తున్నారని కేసీఆర్ వాదన మొదలు పెట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు రాజకీయంగా అవసరం వచ్చినప్పుడల్లా చంద్రబాబు బూచి చూపడం కెసిఆర్‌కు అలవాటుగా మారింది. 2018లో చంద్రబాబును బూచిగా చూపించి బొడ్లో కత్తిపెటుటుకుని తిరుగుతున్నాడని ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రచారం ఫలించి రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చారు. 2023 ఎన్నికల్లో అది పనిచేయలేదు. దీంతో ఇప్పుడు నీళ్ల విషయంలో చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కలిసి తెలంగాణకు, ముఖ్యంగా మహబూబ్‌నగర్

జిల్లాకు అన్యాయం చేస్తున్నారని కొత్త పల్లవితో సభలు పెట్టేందుకు సిద్ధం అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ వాసి అయినందున ఆయన తన సొంత జిల్లాకు అన్యాయం చేసుకుంటారని ఎవ్వరు కూడా అనుకోరు. చంద్రబాబుతో కుమ్మక్కు అవుతారనడానికి ఆధారాలు లేవు. ఏ రాజకీయ నాయకుడైనా సొంత ప్రాంత ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయాలు చేస్తారని అనుకోవడానికి లేదు. అందులోనూ కెసిఆర్‌ను ఇక అధికారంలోకి రానివ్వనని శపథం కూడా చేశారు. పాలమూరు రంగారెడ్డిపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. అందుకేనేమో కెసిఆర్ కూడా ప్రస్తుతానికి ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారు. నీటి అంశాలపై ప్రజలు వెంటన స్పందిస్తారి అనుకుని ఉంటారు. ప్రజల్లో సెంటిమెంటును రగిలించడానికి ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో బహిరంగ సభలు పెట్టాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్టుగా కనిపిస్తోంది. ఉంది. తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించడానికి ప్యూచర్ సిటీలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైజింగ్ సమ్మిట్ నిర్వహించడాన్ని ఎగతాళి చేసారు. నిజానికి తాను ద్వేషించే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడాన్ని జీర్ణించుకోలేకనే రెండేళ్లుగా ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు. అసెంబ్లీకి కూడా రాకుండా పోయారు. తన దృష్టిలో అల్పుడైన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం కెసిఆర్ సహా బిఆర్ఎస్ శ్రేణులకు ఇప్పటికీ మింగుడు పడడం లేదు. దీనికితోడు సొంతంగా వ్యూహాలతో కాంగ్రెస్‌కు బలం చేకూరుస్తున్నారు. రాజకీయంగా తాను చేసిన పొరపాట్లను సరిదిద్దుకోవడానికి కెసిఆర్ ఏనాడూ ప్రయత్నించలేదు.పొరపాట్లను గుర్తించి సరిదిద్దుకుంటారని అనుకుంటే అలా జరగడం లేదు. అందుకే ప్రజలను మోసం చేసి రేవంత్‌రెడ్డి అధికారం లోకి వచ్చారని ప్రచారం చేస్తున్నారు. ఉద్యమ సమయంలో ప్రజల్లో ఉండే భావోద్వేగాలు ఎల్లకాలం ఉంటాయని ఇంకా కేసీఆర్ నమ్ముతున్నారు. అందుకే కృష్ణాజలాల పేరుతో రాజకీయానికి పావులు కదుపుతున్నారు. రాజకీయాల్లో అతిశయంతో పనిచేస్తే ఓటమి తప్పదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులగా విస్మరించారు. ఇప్పుడు ప్రజలకోసం అని బయలుదేరితే ప్రజలు నమ్ముతారని అనుకోవడం కెసిఆర్ మూర్ఖత్వమే అవుతుంది.

## హెచ్-1 వీసాలపై కక్ష సాధింపు ధోరణి

న్యూఢిల్లీ: వీసా కష్టాలు ఇప్పట్లో తీరేలా లేవు. భారత విదేశాంగశాఖ అమెరికాతో సంప్రదింపులు జరిపినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపారు. అయితే ఇదంతా కేవలం భారత్ పట్ల ట్రంప్ అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరిగానే గుర్తించాలి. ప్రజలు ఇబ్బంది పడుతున్నా, టెక్ కంపెనీలు సూచించినా ట్రంప్ వైఖరిలో మార్పు రాలేదు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత భారత్‌కు భారీ స్థాయిలో నష్టం వాటిల్లింది. ఇప్పటి వరకు ఆయన తీసుకున్న నిర్ణయాలు అన్ని రకాలుగా భారత్‌ను కష్టాల్లో పడేశాయి. హెచ్ 1 బీ వీసాల పీజు భారీగా పెంచేశారు. హెచ్ 1బీ వీసా ఫీజులను ఏడాదికి 1,00,000 డాలర్లు వరకు పెంచారు. హెచ్ 1బీ వీసాల రుసుము పెంచిన కొన్ని రోజులకు మరో దారుణమైన నిర్ణయం తీసుకున్నారు. విదేశీ చిత్రాలపై ఏకంగా 100 శాతం టారీఫ్‌లు విధించారు. అమెరికాలో భారతీయ సినిమాలకు మంచి ఆదరణ ఉంటుంది. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంతో భారత చిత్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడింది. ఇంతటితో ట్రంప్ కక్ష సాధింపు చర్యలు ఆగలేదు. భారత్‌నుంచి అమెరికాకు ఎగుమతి

అయ్యే బియ్యంపై 50 శాతం టారీఫ్‌లు విధించారు. ఒకరకంగా చెప్పాలంటే 2025లో భారత్, అమెరికాల మధ్య సంబంధం టారీఫ్‌ల వివాదంతోటే గడిచిపోయింది. అవకాశం ఉన్న ప్రతీ దానిపై ట్రంప్ టారీఫ్‌లు వేసేశారు. తమ దేశంతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోలేదన్న కోపంతో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. వాణిజ్య ఒప్పందాలు చేసుకోలేదన్న కారణంతో ఆగస్టు నెలలో భారత్‌పై ఏకంగా 50 శాతం టారీఫ్‌లు వేశారు. రెండు దేశాల మధ్య చర్చలు జరిగినా ఫలితం లేకుండా పోయింది. రష్యాతో ఇండియా ఆయిల్ కొనుగోలు చేయటం ఇష్టం లేని ట్రంప్ బెదిరింపులకు దిగారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ..!



బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు...

పత్తికొండ ప్రతినిధి: (ఉదయం న్యూస్)

పత్తికొండ మండలం పుచ్చకాయలమాడ గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేస్తూ.. బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం అంటూ, బాల్యవివాహాలు బాలికల విద్య , రక్షణ , ఆరోగ్యం , మరియు అభివృద్ధికి ఆటంకం కలకడమే కాకుండా వారి కళలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుంది. అందువల్ల మేమంతా ప్రతిజ్ఞ చేస్తున్నాం అంటూ... 1. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తాం. 2. నా కుటుంబం, నా పరిసరాలు, నా గ్రామం మరియు సమాజంలో బాల్యవివాహాలు జరగకుండా చూస్తాం. 3. బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాలైనా మా పంచాయతీ మరియు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని తెలియజేస్తున్నాం. 4. బాలల విద్య మరియు భద్రత కోసం మా గళాన్ని వినిపిస్తాము. 5. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు తెలియజేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇంద్రాణి, అంగన్వాడి కార్యకర్తలు బి. హైమావతి, బి శివపార్వతి పాల్గొన్నారు.

# పెన్షన్ అందక ఏడాది గా నరకం అనుభవిస్తున్న 80 సంవత్సరాల వృద్ధురాలు.

ఉదయం న్యూస్ శిరివెళ్ల



సిరివెళ్ల మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో నివసిస్తున్న పాణ్యం మరియమ్మ అను 80 సంవత్సరాల వృద్ధురాలు అధికారుల చుట్టూ తిరుగుతూ మానసిక వేదనకు గురవుతున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పెన్షన్లు అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశిస్తుంటే స్థానిక అధికారులు సచివాలయ సిబ్బంది యొక్క నిర్లక్ష్యం కారణంగా పెన్షన్ అందడం లేదని సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరియమ్మ భర్త ఆనందరావు మృతి చెంది ఏడాదిన్నర అవుతున్నదని నాటి నుండి ప్రభుత్వ పెన్షన్ కోసం గ్రామ సచివాలయం మరియు మండల ప్రజాపరిషత్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నట్లు తెలిపారు రికార్డింగ్ డొక్కనిందని నిరుపేద కుటుంబానికి చెందిన పన్నెం మరియమ్మకు ప్రభుత్వ వితంతు పెన్షన్ అందించి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని కోరారు.

# సి ఏ పూర్తి చేసి కాన్వకేషన్ అందుకోవడం ఆనందంగా ఉంది

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి






కర్ణాటక రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక పి ఇ ఎస్ యూనివర్సిటీ నుండి పూర్తి చేసి ఆ కోర్సు కు సంబంధించిన కాన్వకేషన్ అందుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందని బొమ్ము మాధవ లక్ష్మీనారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బెంగళూరులోని పీఈఎస్ యూనివర్సిటీలో సిఏ కాన్వ కేషన్ సర్టిఫికెట్ అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ అవధూత యోగేంద్ర నారాయణరెడ్డి స్వాముల వారి ఆశీస్సులతో బొమ్ము చిన్న వీర రెడ్డి గారి కుమారుడైన బొమ్ము దామోదర్ రెడ్డి గారి కుమారుడైన నేను, సీఏ, పూర్తి చేశాను మాది కడప జిల్లాలోని పోరుమామిళ్ల పట్టణం. నేను 2020లో నా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన అనంతరం నేను చార్టెడ్ అకౌంటెన్సీ (సిఏ) కోర్సును ప్రారంభించాను. ఈ ప్రయాణం అంత సులభమైనది కాకపోయినప్పటికీ, మా తండ్రి గారుతో సహా మా కుటుంబ సభ్యులందరూ ప్రతి దశలో నాకు అండగా నిలిచి, నిరంతర ప్రోత్సాహం మరియు ధైర్యం అందించారు. వారి త్యాగాలు, ఆశీర్వాదాలు మరియు దేవుని కృపతో నేను మే 2025లో చార్టెడ్ అకౌంటెంట్‌గా అర్హత పొందాను. ఈ విజయం నా వ్యక్తిగత జీవితానికే కాకుండా మా కుటుంబానికి కూడా ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఈ స్మరణీయ ఘట్టానికి కొనసాగింపుగా, నా కాన్వొకేషన్ కార్యక్రమం బెంగళూరులోని పిఇఎస్ యూనివర్సిటీలో జరిగింది. ఈ ప్రాధాన్యత గల రోజున మా తండ్రి గారితో పాటు మా మామగారు శ్రీయపురెడ్డి శివ నారాయణ రెడ్డి గారు మా అత్తగారు శ్రీయపురెడ్డి అన్నపూర్ణ గారు ఈ కార్యక్రమానికి హాజరై తమ అమూల్యమైన ఆశీర్వాదాలు అందించారు.

# ఈనెల 30న వైకుంఠ ఏకాదశి వేడుకలు.

ఉదయం న్యూస్ రుద్రవరం.






మండలంలోని కొండమాయపల్లి పొలిమేరలో వెలసిన శ్రీ లక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 30న వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వారు మాట్లాడుతూ 30వ తేదీ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ,కళ్యాణోత్సవం, నిర్వహిస్తున్నామన్నారు. 29వ తేదీ సోమవారం రాత్రి 12 గంటలకు స్వామికి ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలు ప్రత్యేక అలంకరణ ఉత్తర ద్వారం నుంచి ప్రత్యేక పూజ అనంతరం దర్శనము ప్రారంభమవుతుందన్నారు. ఉదయం 10 గంటలకు కళ్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం వ్యాఖ్యాత శ్రీమన్ దివి హైగ్రీవాచార్యులు వారిచే వెంకటేశ్వర స్వామి క్షేత్ర వైభవం ప్రవచనములు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 1 గంటకు కోలాట కార్యక్రమం ఉంటుందన్నారు. ఉదయం భక్తులకు అల్పాహారము మధ్యాహ్నము భోజన వసతులు కల్పించడం జరిగిందన్నారు. కావున భక్తులు వైకుంఠ ఏకాదశి పూజలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ మీటింగ్

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్




ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ
జిల్లాలో యువత కి ఉద్యోగ ఉపాధి అందించడం కోసం పరిశ్రమలు స్థాపన ముఖ్యమైనదని. టీజీ - ఐ పాస్ లో వివిధ పరిశ్రమలు నెలకొల్పడానికి దరఖాస్తు పెట్టుకున్న అన్ని ఆయా డిపార్ట్మెంట్ వారిగా వెరిఫై చెయ్యాలని ఒకవేళ యూనిట్ నెలకొల్పడానికి సుముఖంగా లేనియెడల డిలీట్ చెయ్యాలని తెలిపారు. అలాగే అన్ని పరిశ్రమల్లో కార్మికులకు ఇన్స్యూరెన్స్ చేయించాలనీ అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ లో ప్రతి డిపార్ట్మెంట్ వారిగా అన్ని శాఖల అధికారులు తనిఖీలు చెయ్యాలని ఆదేశించారు. ఎక్కువ మంది కూలీలు పని చేసే పరిశ్రమల్లో సేఫ్టీ మెథడ్స్ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.
ఈ కమిటీలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణేష్ రామ్, ఎల్డిఎం హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పోలేరమ్మ రస్తాలో మట్టి తవ్వకాలను ఆపండి.

ఉదయం న్యూస్ రుద్ర వరం



మహాదేవపురం గ్రామ ప్రజల సమక్షంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేసిన నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగుల. శిరివెళ్ల : మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో గ్రామం పుట్టినప్పటి నుండి ఉన్నటువంటి పోలేరమ్మ రస్తా, పొలాలకు మరియు సర్వ నరసింహస్వామి ఆలయానికి రాకపోకలకు సౌకర్యంగా ఉన్న రస్తా ను మట్టి వ్యాపారస్తులు జెసిబి యంత్రాలతో ధ్వంసం చేసి మట్టిని తోడేసి ఇతర ప్రాంతాలకు తరలించి అమ్ముకున్నారని. నిబంధనలకు విరుద్ధంగా అధిక లోతు గుంతలు ఏర్పడే విధంగా మట్టిని తోడేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పార్టీలకు కులమతాలకు అతీతంగా తరలివచ్చిన మహదేవాపురం గ్రామ ప్రజల సమక్షంలో ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామ్ భూపాల్ రెడ్డి ఇతర వైసీపీ నేతలు ప్రముఖులు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ గారికి వినతి పత్రం అందజేశారు. ప్రజలు మండల స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేయడం జరిగిందని. 2025 డిసెంబర్14వ తేదీ అర్ధరాత్రి, మరియు 2025 డిసెంబర్ 26వ తేదీ అర్ధరాత్రి పోలేరమ్మ రస్తాను తోడేస్తూ మట్టిని అమ్ముకొనుచున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. మట్టి వ్యాపారులు అర్ధరాత్రిలు అలజడులు సృష్టిస్తూ భయభ్రాంతులకు పాల్పడుతూ గ్రామస్తులు ఎవరూ అడ్డు రాకుండా రాత్రులకు రాత్రిళ్ళు పోలేరమ్మ రస్తాను త్రవ్వి మట్టిని టిప్పర్ల ద్వారా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. శిరివెళ్ల ఎస్ఐ వారి వద్దకు వెళ్లి జెసిబి యంత్రాలను టిప్పర్లను స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు అందరూ కోరినప్పటికీ ఎటువంటి స్పందన లేదని. ఎంపీడీ సి శివ మల్లేశ్వరప్ప రోడ్డు అభివృద్ధికి గాను ఇచ్చిన తీర్మానం లెటర్ ఆసరాగా చేసుకుని పూర్వం నుండి ఉన్నటువంటి పోలేరమ్మ రస్తా ధ్వంసం చేశారన్నారు. మట్టిని త్రవ్వమని ఎక్కడే గాని అనుమతి ఇవ్వలేదని ఎంపీడీవో అన్నారు. తాసిల్దార్ గారిని కలిసి మట్టి వ్యాపారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరగా మట్టి తవ్వకాలు ఆపాలని స్థానిక పోలీసులకు తెలియజేశారు. జిల్లా ఎస్పీ గారికి కలెక్టర్ గారికి స్థానిక పోలీసులకు తాసిల్దార్ గారికి తెలియజేసినప్పటికీ ప్రేక్షకపాత్ర వహించడం పట్ల మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్ట పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా విలువైన మట్టిని పూర్వం నుండి ఉన్న రహదారిని జెసిబి మిషన్లతో తోడిసి గుర్తు తెలియని వ్యక్తులు అమ్ముకుంటున్నారన్నారు. స్థానిక అధికారులు ఏమి చేయలేక ప్రేక్షక పాత్ర వహిస్తూ ఒకరిపై మరొకరు చర్యలు తీసుకుంటామని పొంతన లేని కాలయాపనతో ఉదాసీన వైఖరి అవలంబిస్తూ మట్టి వ్యాపారులకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని తెలిపారు.
పోలేరమ్మ దారిలో గ్రామస్తులం అందరు పొలాలకు వెళ్లి పంటల సాగు చేస్తూ దిగుబడులను సాధిస్తూ గ్రామ ప్రజలందరూ రాకపోకలు సాగించేవారని రెవెన్యూ రికార్డులలో సైతం దారి ఉన్నదని. ఈ దారి శిరివెళ్ల మండలం లోని పలు గ్రామాల నుండి సర్వ నరసింహస్వామి ఆలయానికి వెళ్లేవారని ఈ దారిలో పూర్వం ఆధ్యాత్మిక పారువేట పల్లకి ఉత్సవాలు సైతం నిర్వహించేవారని ఎంతో చరిత్ర కలిగిన పూర్వపు పోలేరమ్మ రహదారిని మట్టి వ్యాపారులు కొల్లగొట్టి ధ్వంసం చేసి రాకపోకలు లేకుండా దొంగ చాటుగా రాత్రి సమయంలో అన్యాయంగా అక్రమంగా చట్ట విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా రహదారి తొడేసి అమ్ముకొని సొమ్ము చేసుకుంటూ గ్రామ ప్రజల యొక్క అభిప్రాయాన్ని తీర్మానాలను తుంగలో తొక్కు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున పోలేరమ్మ రస్తాను ధ్వంసం చేసి అక్రమంగా మట్టిని తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని జెసిబి యంత్రాలను టిప్పర్లను ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని గ్రామ ప్రజలఅందరికీ న్యాయం చేయాలని పార్టీలకు అతీతంగా తరలివచ్చిన గ్రామ ప్రజల సమక్షంలో జిల్లా కలెక్టర్ గారికి మాజీ ఎమ్మెల్యే గంగుల వినతి పత్రం అందజేశారు.

# ప్రకృతి వ్యవసాయం పై మండల స్థాయి సమన్వయ సమావేశము

ఉదయం న్యూస్ఆత్మకూరు



ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా అమలు చేయాలనే లక్ష్యంతో ఈరోజు కొత్తపల్లి మండలంలోని మహిళా మండల సమాఖ్య కార్యాలయంలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ అనుబంధ శాఖలు, రైతు సాధికార సంస్థ, సెర్ప్%-%వెలుగు సంస్థల సమన్వయంతో మండల స్థాయి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో వెలుగు ప్రాజెక్టు ఏరియా కో ఆర్డినేటర్ పుల్లయ్య గారు పాల్గొని మాట్లాడుతూ, ప్రతి గ్రామ సంఘ సమావేశంలో ప్రకృతి వ్యవసాయ అంశాన్ని అజెండాగా తీసుకుని చర్చించాలని సూచించారు. చిన్న రైతులు, స్వయం సహాయక సంఘాల%ఎ% సభ్యులతో ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేయడమే కాకుండా ప్రతి ఇంట్లో పెరటి తోటల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని లినేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (%చీవీచీఖీ%)లిగా జాతీయ స్థాయిలో అమలు చేయడం సంతోషకరమని, ప్రతి ఒక్కరు తప్పకుండా తమకు ఉన్న పొలంలో కనీసం ఒక 50 సెంట్లు ఐనా ప్రకృతి వ్యవసాయం చేయాలని చెప్పడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ విభాగం అడిషనల్ డీపీఎం సలాం గారు నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్‌పై అవగాహన కల్పించి, మండలంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాలు, కొత్తగా ఎంపికైన %చీవీచీఖీ% గ్రామాల్లో చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. అలాగే మండల సమాఖ్య స్థాయిలో ప్రకృతి%ఎ% వ్యవసాయ కమిటీగా ముగ్గురు సభ్యులను ఎంపిక చేసినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ తరఫున మండల వ్యవసాయ అధికారి గారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం%-%రసాయనిక వ్యవసాయం మధ్య ఉన్న తేడాలను వివరించి, యూరియా, డీఏపీ వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని సూచించారు. అలాగే ప్రతి రైతు తప్పకుండా విత్తన శు ద్ధి చేసుకోవాలని, అలాగే పంటల మార్పిడి ఉండాలని ఒకే పంట ప్రతిసారీ వేస్తే దిగుబడి తగ్గుతుంది అని రైతులు వినూత్న పంటల సాగు అలవాటు చేసుకోవాలని చెప్పడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం ఎస్ ఆర్ పి నరేంద్ర గౌడ్ మాట్లాడుతూ ఒకే పంట సాగు చేయటం వల్ల కలిగే నష్టాలు పలు పంటల సాగు వల్ల కలిగే లాభాలు చెప్పడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో సాగు చేస్తున్న వివిధ పంటల గురించి వివరించారు. పలు పంటల సాగులో మిల్లెట్ సాగు చేయాలని చెప్పడం జరిగింది. మోడల్ మేకర్ సయ్యద్ భాషా మరియు మహబూబ్ భాష ఎన్ఏంఎన్ఎఫ్ ద్వారా గ్రామంలో జరుగుతున్న మరియు చేపట్టబోయే కార్యక్రమాలు, కిచెన్ గార్డెన్ సాగు గురించి మరియు ప్రకృతి వ్యవసాయ చేయటం వల్ల రసాయన రహిత ఆహారం వస్తుంది అని ప్రకృతి వ్యవసాయ పంటలకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉంది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం అబ్దుల్ సలాం %ఎ%గారు, సెర్ప్ ఏసీ పుల్లయ్య గారు, వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం , ఎస్ఆర్పి నరేంద్ర గౌడ్,ఎం టి మహబూబ్ భాష, మోడల్ మేకర్ సయ్యద్ భాషా, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్లు సరస్వతి, రాజు నాయక్, చిన్న స్వామి నాయక్, ఏఈఓ నాగశ్రీ, ఎంపీవోలు, వె??లుగు సీసీలు, వివోఏలు, ఐసీఆర్పీలు, మండల సమాఖ్య మహిళా సభ్యులు, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

# అఖండ 2 అద్భుతమైన సినిమా

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ప్రతి ఒక్క హిందువు భారతీయుడు తప్పక చూడాల్సిన మూవీధర్మం దారి తప్పిన వాళ్లకు ఈ సినిమా ఓ గుణపాఠం.
సనాతన ధర్మ రక్షణ అవసరాన్ని నొక్కి చెప్పిన సినిమా
ఇలాంటి సినిమాలు భవిష్యత్తులో మరిన్ని రావాలి.
ఇప్పటికైనా హిందూ ధర్మమనే గొడుగు కిందకు రావాలని కోరుతున్నా
సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు నరేంద్రమోదీ.
మోదీ పాలనలో కరోనా వ్యాక్సిన్ ను ప్రపంచానికి అందించగలిగాం
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి.
దర్శకుడు బోయపాటితో కలిసి అఖండ 2 సినిమాను వీక్షించిన కేంద్ర మంత్రి.
ప్రతి ఒక్క హిందువుతోపాటు ప్రతీ భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా అఖండ 2 అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అని అన్నారు. ధర్మాన్ని దారి తప్పిన వాళ్లకు ఈ సినిమా ఓ గుణపాఠమని చెప్పారు. సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు నరేంద్రమోదీ ఈ దేశాన్ని పాలిస్తున్నారు కాబట్టే కరోనా వంటి మహమ్మారికి విరుగుడుగా వ్యాక్సిన్ ను కనుగొని ప్రపంచానికి అందించగలిగామని తెలిపారు. హైదరాబాద్ లోని బంజారాహిల్స్ ప్రసాద్ ల్యాబ్స్ లో ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీనుతో కలిసి అఖండ 2 తాండవం సినిమాను బండి సంజయ్ వీక్షించారు. బీజేప రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్, అధికార ప్రతినిధి జె.సంగప్పసహా పలువురు బీజేపీ రాష్ట్ర నాయకులు బండి సంజయ్ తో కలిసి ఈ సినిమాను చూశారు. సినిమా అనంతరం బోయపాటితో కలిసి బండి సంజయ్ ఏమన్నారంటే:
అఖండ 2 సినిమా చూడటం చాలా సంతోషంగా ఉంది. సంచలనాలకు మారుపేరు బోయపాటి శ్రీను. సమాజానికి ఉపయోగపడే సినిమాలు తీస్తున్నారు. పరమేశ్వరుడు ఆవహించడంతో ఈ సినిమా చేసినట్లున్నారు. కమర్షియల్ హంగులకు అద్భుతమైన సందేశాన్ని ఇస్తూ తీసిన సినిమా. సనాతన ధర్మం గురించి సినిమా చేయాలంటే చాలా ధైర్యముండాలి. ఈ దేశంపైన, సనాతన ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలపై దాడులు జరుగుతున్నా తట్టుకుని నిలబడిదంటే, దానికి కారణం మనం నమ్ముకున్న సనాతన ధర్మమే. ఆ నిరంతర చరిత్రను అద్భుతంగా సినిమా అఖండ తాండవం. దేశ సరిహద్దులను సైనికులు రక్షిస్తే..ధర్మాన్ని సమాజం రక్షించుకోవాలి. అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉండటం కూడా తప్పే. అన్యాయాన్ని ఎదురించి సమాజాన్ని రక్షించేవాడే గొప్ప. సనాతన ధర్మం గొప్పతనం వినడం కంటే అఖండ తాండవం సినిమా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువుపై, భారతీయుడిపై ఉంది. మిగిలిన ఈ జీవితాన్ని ధర్మం, దేశం కోసం అర్పించాలనే సినిమా అఖండ.
భారత్ ఎప్పటికీ ప్రపంచంలోనే శక్తివంతమైన దేశం. కోవిడ్ తరుణంలో ప్రపంచమంతా దిక్కులు చూస్తుంటే..సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు ఈ దేశాన్ని పాలిస్తున్న సందర్భంలో కోవిడ్ వస్తే,ఏ విధంగా ఎదుర్కొన్నారో, ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన ద్రుశ్యాలను మనం కళ్లారా చూశాం. అంతటి యోధుడు నరేంద్రుడు భారత్ ను పాలిస్తున్నాడు కాబట్టే వ్యాక్సిన్ ను అందించగలిగినం. సైంటిస్టులను ప్రోత్సహించినం. కరోనా వ్యాక్సిన్ అందించిన భారత్ బయోటెక్ హైదరాబాద్ లో ఉంది. మోదీ స్వయంగా ఇక్కడికి వచ్చి వ్యాక్సిన్ ను పరీక్షించాడు.
అఖండ తాండవం సినిమాను ప్రతి హిందువు, భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా. బోయపాటి శ్రీనివాస్ దర్శకత్వంలో బాలక్రిష్ణ అద్భుతంగా నటించారు. బాలయ్య సినిమాల కోసం విద్యార్థులు, కాలేజీలు, యువకులు బెట్టింగులు పెట్టి మరీ వెళుతున్నారు. ఎన్టీఆర్ రూపంలో బాలయ్యను చూస్తున్నాం. అఖండ సినిమాలో బాలయ్యను చూస్తే శివుడే మన ముందు కన్పించినట్లుంది. అఖండ సినిమాను లీనమై చూశాం. ఎక్కడా రాజీపడకుండా అఖండ 2 సినిమా చూసిన బోయపాటి శ్రీనుకు ప్రత్యేక అభినందనలు. ఈ సినిమాను అందరం ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.
సనాతన ధర్మాన్ని కాపాడేలా మరిన్ని సినిమాలు రావాలి. ఈ దేశంలో అంతర్గతంగా జరుగుతున్న దాడులను, పరిస్థితులను ఆసరాగా చేసుకుని సినిమాలు తీసి ప్రజలను మేల్కోల్పాల్సిన అవసరం ఉంది. కొంత మంది ధర్మం విషయంలో దారి తప్పుతున్నారు. దేవుడు లేడు, హిందూ సనాతన ధర్మం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వారందరికీ అఖండ 2 సినిమా గుణపాఠం.

# హిందువులు లక్ష్యంగా బంగ్లాలో దాడులు !




బంగ్లాదేశ్‌లో అల్లర్లు భారత్‌ను రెచ్చగొట్టేలా సాగుతున్నాయా అన్న అనుమానం కలుగుతోంది. ఎందుకంటే యూనస్ తాత్కాలిక నేతగా పగ్గాలు చేపట్టిన తరవాత హిందువులు లక్ష్యంగా దాడులు పెరిగాయి. హసీనాను పదవీచ్యుతి చేసిన తరవాత హిందువులు లక్ష్యంగా దాడులు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే వందలమందిని హతమార్చారు. హసీనా భారత్‌లో తలదాచుకుంటున్న నేపథ్యంలో కావాలనే అక్కడి మైనార్టీ హిందువులపై దాడులు విపరీతం అయ్యాయి. రాజకీయ హింసలో భాగంగా వీటిని చూపే ప్రయత్నం చేసి తప్పించుకోవాలని చూస్తున్నారు. అయితే గత ఏడాదిగా అక్కడ జరుగుతున్న అల్లర్లు కేవలం హిందువులను ఊచకోత కోసేవిగా ఉన్నాయి. పనిగట్టుకుని మూకలు రెచ్చిపోతున్నా, తాత్కాలిక ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఇద్దరు హిందువులను హతమార్చారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దారుణాలపై భారతదేశంలో ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవు తున్నాయి. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మూక దాడులను, హత్యలను సినీ ప్రముఖులు ఖండిస్తున్నారు. గాజాలో జరిగిన పరిణామాలను అయ్యో పాపం అనుకున్న భారతీయులు, పొరుగు దేశం బంగ్లదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా మౌనం వీడాలంటూ సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. ఈ క్రమంలోనే హీరోయిన్లు జాన్వీపూర్, కాజల్ అగర్వాల్, సీనియర్ నటి, మాజీ ఎంపీ జయప్రద చేసిన పోస్టులు వైరల్‌గా మారాయి.బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆ దేశం రణరంగంగా మారిన సంగతి తెలిసిందే. అక్కడ ఇటీవల హిందువులపై వరుస దాడులు జరుగుతున్నాయి. తొలుత దీపుచంద్ర దాస్ అనే వ్యక్తిని దారుణంగా కొట్టి చంపి, అతని మృతదేహానికి నిప్పంటించిన ఘటన మురువకముందే తాజాగా మరో వ్యక్తిని కొట్టి చంపిన సంఘటన జరిగింది. అమృత్ మండల్ అలియాస్ సామ్రాట్ అనే వ్యక్తి రాజ్‌బరిలోని పంగ్షా ఉప జిల్లాలో హత్యకు గురయ్యాడు. సామ్రాట్ హత్య ఏ విధంగానూ మతపరమైనది కాదని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇది కేవలం హత్యను కప్పిపుచ్చుకోవడానికి చేసిన ప్రయత్నం తప్ప మరోటి కాదు. అయితే హిందువులపై జరుగుతున్న వరుస దాడులపై భారత్ తీవ్రంగా స్పందించింది. మైనారిటీ కమ్యూనిటీ సభ్యులను లక్ష్యంగా చేసుకుని ఇటీవల జరిగిన వరుస సంఘటనలను ఆందోళన కలిగించేవిగా అభివర్ణించింది. హిందువులపై ఇలాంటి హింసను విస్మరించలేమని భారత్ హెచ్చరించింది. సరిహద్దు వెంబడి జరుగుతున్న పరిణామాలను న్యూఢిల్లీ తీవ్రంగా పరిగణించిందని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. హిందువులపై జరుగుతున్న హింసను విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. బాధ్యులను గుర్తించి శిక్షిస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో ఇటీవలి పరిణామాల గురించి ప్రపంచమంతా గమనిస్తోంది. వాటిని నిశితంగా గమనిస్తున్నట్లు భారత్ కూడా పేర్కొంది. శాంతిభద్రతల పరిస్థితి విషయానికొస్తే అక్కడ ఏం జరుగుతుందో ఎప్పటి కప్పుడు భారత్ తెలియజేస్తున్నది. బంగ్లాదేశ్‌లోని హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు సహా మైనారిటీలపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగించే విషయమని జైస్వాల్ అన్నారు. మైమెన్‌సింగ్‌లో ఇటీవల జరిగిన హిందూ యువకుడి దారుణ హత్యను ఖండిస్తున్నామని అన్నారు. ఈ నేరానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టాలని ఆశిస్తున్నాం. తాత్కాలిక ప్రభుత్వ హయాంలో హత్యలు, దహనాలు, భూ కబ్జాలతో సహా మైనారిటీలపై 2,900 కంటే ఎక్కువ హింసాత్మక సంఘటనలు జరిగినట్లు స్వతంత్ర వర్గాలు నమోదు చేశాయి. ఈ సంఘటనలను కేవలం రాజకీయ హింసగా తోసిపుచ్చలేమని పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో ఇద్దరు హిందూ వ్యక్తులను కొట్టి చంపిన నేపథ్యంలో భారత్ ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే ప్రపంచవ్యాప్తంగా నిరసలు వస్తున్నా బంగ్లాదేశ్‌లో ముస్లిమేతరులు సహా పలువురి మీద జరుగుతున్న దాడులపై ప్రకంపనలు ఆగడం లేదు.విప్లవవాద నాయకుడు షరీఫ్ ఒస్మాన్ హడీ హత్యను నిరసిస్తూ అతని మద్దతుదారులు శుక్రవారం ఢాకాలోని కీలక కూడలిని దిగ్బంధం చేశారు. న్యాయం చేయాలని నినదిస్తూ బైఠాయించడంతో ట్రాఫిక్ గంటలతరబడి నిలిచిపోయింది. ఢాకా విశ్వవిద్యాలయ మసీదు నుంచి షాబాగ్ వరకు ప్రదర్శన చేపట్టి ధర్నా నిర్వహించారు. న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. హడీ హత్యానంతరం చెలరేగిన అల్లర్లు, విధ్వంసకాండలో హిందూ కార్మికుడు దీపూ చంద్రదాస్ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మరోవైపు.. బ్రిటన్‌లోని ప్రవాసం వీడి 17 ఏళ్ల తర్వాత స్వదేశానికి చేరుకున్న బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక ఛైర్మన్ తారిఖ్ రహ్మాన్ తన తండ్రి, బంగ్లా మాజీ అధ్యక్షుడు జియాఉర్ రహ్మాన్ సమాధిని సందర్శించి నివాళులర్పించారు. 19 ఏళ్ల తర్వాత ఈ సమాధి వద్దకు రాగలగడంపై ఉద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకున్నారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీ లపై దాడుల్ని కేంద్ర మాజీమంత్రి మీనాక్షీ లేఖి ఖండించారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో ఇంకా కొందరు నేతలు మొగల్ చక్రవర్తి బాబర్ మాదిరి ఆలోచనాధోరణితో ఉన్నారని విమర్శించారు. అందుకే ఆ రెండు దేశాల్లో హత్యలు జరుగుతున్నాయన్నారు. భారత్‌ను రెచ్చగొట్టాలనేదే వారి ఉద్దేశమని ఆరోపించారు. దండెత్తి వచ్చేవారిపై సహృదయత చూపాల్సిన అవసరం లేదన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడుల్ని భారత్ ఖండించింది. కిరాతకమైన దాడిలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోవడానికి కారకులైన దోషుల్ని శిక్షించాలని డిమాండ్ చేసింది. తాత్కాలిక ప్రభుత్వం వచ్చాక దాదాపు 2,900 హింసాత్మక ఘటనలు మైనారిటీలపై జరిగాయని విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. వీటిని రాజకీయ హింసగా కొట్టిపారేయ లేమంది. పశ్చిమబెంగాల్ శాసనసభ విపక్షనేత సువేందు అధికారి కోల్‌కతాలో బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషన్ కార్యాలయంలో సీనియర్ అధికారులను కలిశారు. హిందూ మైనారిటీలపై దాడులకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐదులక్షల మంది సన్యాసులతో వచ్చి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. బంగ్లాదేశ్‌లోని రెండుకోట్ల మంది హిందువుల్ని పదేపదే లక్ష్యంగా చేసుకుంటుంటే భారత్‌లోని వందకోట్ల మంది హిందువులు మౌన ప్రేక్షకులుగా కూర్చొంటారా అని ప్రశ్నించారు.

# నకిలీ ఏజెంట్ల మాటలు నమ్మకండి

**వీసా దరఖాస్తుదారులకు అమెరికన్ ఎంబసీ హెచ్చరిక**




న్యూఢిల్లీ:మిడియేటర్ల మాటలు నమ్మి మోసపోవద్దని, వీసా దరఖాస్తుదారులకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో హెచ్-1బీ వీసా ప్రాసెసింగ్, రెన్యువల్స్ ఆలస్యమవుతుండటంపై యూఎస్ ఎంబసీ స్పందించింది. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని కొందరు నకిలీ ఏజెంట్లు మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొంది. ఎలాంటి జాప్యాలకు తావు లేకుండా వీసా లభించేలా చూస్తామంటూ ఆ నకిలీ ఏజెంట్లు దరఖాస్తుదారుల్ని సంప్రదిస్తున్నారని అప్రమత్తం చేసింది. అలాంటి హామీలను నమ్మొద్దని, దానివల్ల ఆర్థికంగా నష్టం, ప్రయాణ ప్రణాళికల్లో ఇబ్బందులు తలెత్తవచ్చని ఎక్స్ వేదికగా అడ్వైజరీ జారీ చేసింది. వీసా అపాయింట్‌మెంట్లు అధికారిక వెబ్‌సైట్ల ద్వారానే షెడ్యూల్ అవుతాయని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ ద్వారా కాకుండా ఇతర మార్గాల్లో ఎవరైనా వీసా ఇప్పిస్తామంటే అది మోసం కిందికే వస్తుందని హెచ్చరించింది. అధికారిక ప్రక్రియలో భాగంగా పేర్కొన్న ఫీజు కంటే ఎక్కువ మొత్తం చెల్లించాల్సిన అవసరం లేదని సూచించింది. అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ కారణంగా భారత హెచ్-1బీ దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతోన్న సంగతి తెలిసిందే. దాని కారణంగా కొన్ని నెలల పాటు వీసా ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయి. ఈ వ్యవహారంపై మన దేశం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై అమెరికా వర్గాలతో చర్చిస్తున్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

# తిరుమలలో వైకుంఠ ఏర్పాట్లు పూర్తి

**టోకెన్ ఉన్నవారికి మాత్రమే దర్శనాలు**



తిరుపతి: తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేపట్టారు. టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం అంటూ టిటిడి ప్రకటన చేసింది. శ్రీవాణిజ టిక్కెట్లను రద్దు చేశారు. జనవరి రెండు వరకు అంటే 30 నుంచి 2 వరకు కేవలం టోకెన్ దర్శాలు మాత్రమే ఉంటాయి. ఈనెల 30వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలు జరగనున్న తెలిసిందే. ఈ సందర్భంగా టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ...ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. తిరుమల వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చౌదరి తెలిపారు. డిసెంబర్ 30, 31, జనవరి 1వ తేదీ టోకెన్స్ ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వారా దర్శనం కల్పిస్తామని ఆయన వెల్లడించారు. టోకెన్ పొందిన ప్రతి భక్తుడికీ రెండు నుంచి మూడు గంటల్లోనే వైకుంఠ ద్వారా దర్శనం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ ఎటువంటి టోకెన్స్ లేకపోయినా.. సర్వదర్శనం ద్వారా భక్తులకు స్వామివారి దర్శనం కలుగజేస్తామని తెలిపారు. ఈ ఏడాది సుమారు 8లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వారా దర్శనం కల్పించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పుకొచ్చారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తామని చెప్పారు. భక్తులు టీటీడీ ఇచ్చిన సూచనలను గమనించి తిరుమల పర్యటనను ప్లాన్ చేసుకోవాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు.

# పాక్‌తో అప్రమత్తంగా ఉండాల్సిందే

**పాక్ సైనిక వ్యూహాలను తేలికగా తీసుకోరాదు**

**కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ తరవాత మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వచ్చిందన్నారు. పాక్‌ను తక్కువ అంచనా వేయకుండా అప్రమత్తంగా ఉండాలని, అలాగే దానిని నమ్మడానికి లేదన్నారు. పాకిస్థాన్‌లో మారుతున్న సైనిక వ్యూహాలు, అభివృద్ధి చెందుతున్న హైపర్ సోనిక్ క్షిపణి వ్యవస్థలను.. భారత్ తేలిగ్గా తీసుకోకూడదని హెచ్చరించారు . ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్‌తో ఉన్న గత అనుభవాల నుంచి భారత్ చాలా నేర్చుకున్నందున ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు పూర్తి సిద్ధంగా ఉండాలన్నారు. డ్రోన్లు, రాకెట్లు, క్షిపణుల తర్వాత హైపర్‌సోనిక్ సాంకేతికతపై పాక్ దృష్టిసారించిందన్నారు. ఇది భారత్ తేలికగా తీసుకునే విషయం కాదన్నారు. పాక్‌లో ప్రజాస్వామ్యం నామమాత్రంగానే ఉందని.. ఇప్పటికీ సైనిక ఆధిపత్యమే కొనసాగుతుందన్నారు. ఆర్థికంగా దుర్భర పరిస్థితిలో ఉన్న ఆ దేశం.. విదేశాల నుంచి అందే సాయంపైనే ఆధారపడుతుందని థరూర్ అన్నారు. ఇక, బంగ్లాదేశ్ దాని సొంత సమస్యలతో సతమతమవుతోందన్నారు. పాక్‌తో రక్షణ ఒప్పందానికి బంగ్లా చేస్తున్న చర్చల గురించి ప్రస్తావిస్తూ.. భారత్ మాకు శత్రువు అనే అభిప్రాయాన్ని కల్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పొరుగు దేశాల్లో పెరుగుతున్న భారత వ్యతిరేకతపై ఆయన మాట్లాడుతూ.. బంగ్లాలో స్థిరమైన, శాంతియుత వాతావరణం మనకు చాలా కీలకమన్నారు. ఈశాన్య రాష్ట్రాలను భారత్ నుంచి విడదీస్తామంటూ వస్తోన్న హెచ్చరికలపై ఆందోళన వ్యక్తం చేశారు.

# విశాఖలో జాతీయ గిరిజన యువ సమ్మేళనం



**30 నుంచి జనవరి 5వ తేదీ వరకు నిర్వహణ**

విశాఖపట్టణం:విశాఖ మహా నగరంలో జాతీయ గిరిజన యువ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి. మహేశ్వర రావు తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా ఈ నెల 30 నుంచి జనవరి 5వ తేదీ వరకు 17 వ జాతీయ గిరిజన యువ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, కేంద్ర యువజన వ్యవహారాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వరుసగా ఈ ఏడాది కూడా స్మార్ట్ సిటీ విశాఖలో గిరిజన సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. యూత్ హాస్టల్లో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్, ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి 200 మంది గిరిజన యువతీ యువకులు సమ్మేళనంలో పాల్గొంటారని అన్నారు. స్థానిక సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేయడం, గిరిజన సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ఇక్కడ వారికి చాటి చెప్పడమే ఈ సమ్మేళనం లక్ష్యమన్నారు. ఈ పర్యటనలో ఆదివాసీ యువతీ యువకులు ప్రభుత్వ పారిశ్రామిక ప్రాంతాలు పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తారని చెప్పారు. గిరిజన అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల గురించి కూడా తెలియజేయనున్నట్లు తెలిపారు. సమ్మేళనంలో నాలుగు రాష్ట్రాల గిరిజన యువతీ యువకులు ఆయా ప్రాంతాల కళారూపాలను ప్రదర్శిస్తారని అన్నారు. దేశ పురోగతిలో గిరిజనులను భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు ఈ సమ్మేళనం ఎంతగానో దోహద పడుతుందని డిప్యూటీ డైరెక్టర్ మహేశ్వరరావు తెలియజేశారు. పాత్రికేయుల సమావేశంలో నేరయోభారత్ రిసోర్స్ పర్సన్ ఎన్ నాగేశ్వరరావు ఎన్ఎస్ఎస్ నేషనల్ అవార్డు గ్రహీత ఆర్. లీలా ప్రసాద్ పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో రెచ్చిపోయిన దోపిడీ దొంగలు

**ఏటిఎంలను కట్ చేసి భారీగా నగదు దోపిడీ..**

**రంగంలోకి దిగిన పోలీసులు..దర్యాప్తు ముమ్మరం**

నిజామాబాద్:నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దోపిడి దొంగలు రెచ్చిపోయారు. ముఖాలకు మాస్కులు ధరించి, చేతులకు గ్లౌజులు పెట్టుకొని ఏటీఎంలు లూటీ చేశారు.శనివారం తెల్లవారు జామున కారులో వచ్చిన దుండగులు.. గ్యాస్ కట్టర్ల సహాయంతో ఏటీఎంలను కట్ చేసి అందులోని నగదు దోచుకుపోయారు. నగరంలోని ఆర్యనగర్, సాయినగర్ ఏటీఎంలలో భారీ చోరీ జరిగింది . ఏటీఎంలను గ్యాస్ కట్టర్‌తో తెరిచి దుండగులు నగదు లూటీ చేశారు. సాయినగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎంలో సుమారు రూ.9 లక్షలు చోరీ చేశారు. ఆర్యనగర్‌లోని డీసీబీ ఏటీఎంలో దాదాపు రూ.30 లక్షలు ఎత్తుకెళ్లారు. గ్యాస్ కట్టర్ వాడినప్పుడు మరికొంత నగదు మంటల్లో కాలిపోయింది. ఐదుగురు సభ్యుల ముఠా దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. సీసీ ఫుటేజీల ఆధారంగా కేసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాలను కామారెడ్డి ఎస్పీ రాజేశ్ చంద్ర పరిశీలించారు. నిజామాబాద్ టౌన్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగ్రా బ్రాంచ్‌కు సంబంధించిన డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంక్ ఏటీఎంలోకి ప్రవేశించిన దుండగులు గ్యాస్ కట్టర్ సహాయంతో మెషిన్ ను కట్ చేసి సుమారు రూ. 25 లక్షలు దోచుకున్నారు. అలాగే నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద గల ఎస్‌బీఐ ఏటీఎంలోనూ చోరీకి పాల్పడ్డారు. ముందుగా ఏటీఎం సెంటర్‌లో ఉన్న సీసీ కెమెరాలపై స్ప్రే చేసి రికార్డు కాకుండా జాగ్రత్త పడ్డ దుండగులు.. దాదాపు 10 లక్షల వరకు దోచుకుపోయినట్లు తెలిసింది. ఈ రెండు ఘటనా స్థలాలను కామారెడ్డి ఎస్పీ, ఇంచార్జి సీపీ ఎం.రాజేశ్ చంద్ర పరిశీలించారు. చోరీ జరిగిన తీరును పరిశీలించిన అనంతరం.. రెండు బ్యాంకుల మేనేజర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దోపిడీ జరిగిన ఏటీఎం లోపలి, పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజీని సేకరించి, విశ్లేషించాలని ఇంచార్జి సీపీ ఆదేశించారు. అలాగే క్లూస్ టీమ్, సాంకేతిక నిపుణులు, స్థానిక పోలీసు బృందాలతో దర్యాప్తు చేస్తున్నారు. ఏటీఎంల దోపిడీతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం నిఘా కట్టుదిట్టం చేశారు. జిల్లాలోకి వచ్చే, పోయే పాయింట్లలో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు.

# మళ్లీ యూరియా కష్టాలు మొదలు



**చల్లటి చలిలో క్యూలు కడుతున్న రైతులు**

వరంగల్:ఎరువుల కష్టాలు తీరడం లేదు. యాప్ వచ్చినా యూరియా కష్టాలు షరామామూలు అన్నట్లుగా సాగుతున్నయి. చల్లని చలిలో రైతులు క్యూలో చెప్పులు, కర్రలు పెట్టి పడిగాపులు పడుతున్నారు. పలు గ్రామాల్లో రైతులు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. యూరియా ఇప్పించండని వేడుకుంటున్నారు. వానకాలంలో యూరియా కోసం గంటల తరబడి క్యూలోనే ఉన్న అన్నదాతలకు 'ఫర్టిలైజర్ బుకింగ్ యాప్'తో చిక్కుల్లోకి నెట్టింది. రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాల్సింది పోయి, ఎరువుల కష్టాలను మరింత ఎక్కువ చేసేలా రూపొందించిన యాప్ అందుబాటులోకి తెచ్చింది.ఈ యాప్‌ను ప్రారంభించిన తొలిరోజునే పనిచేయకపోవడం గమనార్హం. దీంతో రైతులకు యాసంగిలో కష్టాలు తప్పేలా లేవనే వాదనలు వినిపిస్తున్నాయి. అసలే అంతంత మాత్రం చదువులతో సేద్యం చేసుకుంటున్న రైతన్నకు మొబైల్ యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకోవాలంటే కత్తి మీద సాములాంటిదేనని పేర్కొంటున్నారు. గతంలో ఇచ్చినట్లే ఎరువులను పాత పద్ధతిలోనే ఇవ్వాలని రైతులు కోరుతుతన్నారు. ఫోన్ల గురించి మాకు తెలియదు. మేము ఇప్పటికీ చిన్న ఫోన్లనే వాడుతున్నం. ఎప్పుడు, ఎలా బుక్ చేసుకోవాలో మాకు తెలియదు. వానకాలంలో ఇచ్చినట్లు గోదాంలో పైసలు కట్టి తీసుకపోయినట్లు ఇస్తే బాగుంటుందని సూచిస్తున్నారు.సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ చాలా మంది రైతుల వద్ద ఆండ్రాయిడ్ ఫోన్లు లేవు. ఇప్పటికీ కీ ప్యాడ్ ఫోన్లనే ఉపయోగిస్తున్నారు. ఒకవేళ ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్నా యాప్‌లో ఎరువులు బుక్ చేయడం , ఓటీపీలు చెప్పడంపై ఏ మాత్రం అవగాహన లేదు. ఈసారి యాసంగికి కూడా కష్టాలు తప్పేలా లేవని రైతులు ఆందోళన చెందుతున్నారు. చాలా మంది రైతులకు ఎరువుల షాపుల పేర్లు కూడా తెలియని పరిస్థితి. యాప్‌లో ఎరువులను బుక్ చేసుకుంటే ఊరు, దుకాణం పేరు నమోదై ఉంటుంది. ఏ షాపు పేరు బుక్ చేస్తే అదే దుకాణానికి వెళ్లి ఐటీ నంబర్ చెబితేనే ఎరువులు ఇస్తారు. లేకపోతే ఎరువులు తీసుకోవడం కుదరదు. అది 15 రోజులు దాటితే ఎరువుల బుకింగ్ క్యాన్సిల్ అవుతుంది. ఇలాంటి సమస్యలను రైతులు ఎలా అధిగమిస్తారని, లేక పాత పద్ధతిని ఎంచుకుంటారా అనేది వేచిచూడాలిమరి. పంటల వివరాలు నమోదు చేసుకొని రైతులకు సాగుపై అవగాహన కల్పించాల్సిన వ్యవసాయ శాఖకు ప్రభుత్వం కొత్త టాస్క్ అప్పజెప్పింది. యాప్‌లపై అవగాహన లేని రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ విస్తీర్ణాధికారులదే. డీలర్ షాపుల వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి యాప్‌లపై అవగాహన కల్పించాలని చెప్పడంతో అధికారులు నానా ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ఇప్పటికే ఏఈవోలకు జిల్లా అధికారులు అవగాహన కల్పించే పనిలో పడ్డారు. మారుమూల గ్రామాల్లో రైతులకు అసలు సమాచారం చేరుతుందా, ఆ గ్రామాలకు ఏఈవోలు వెళ్తారా అనేది పెద్ద ప్రశ్న. కామారెడ్డి జిల్లాలో 4 లక్షల 4 వేల 525 ఎకరాలు రైతులు సాగుచేస్తున్నట్లు వ్యవసాయ శాఖ వద్ద లెక్కలు ఉన్నాయి. దీంతోపాటు 40 వేల మంది కౌలు రైతులు కూడా సాగుచేస్తున్నట్లు అంచనా వేశారు. యాసంగి పంటలకు సకాలంలో రైతులకు ఎరువులు అందుతాయో లేదా చూడాల్సిందే మరి.

# ఫేస్‌ప్యాక్ వేసుకునేప్పుడు.. ఈ తప్పులు చేయకూడదు..!







అందంగా, ఆకర్షణీయంగా కనిపించాలని.. ప్రతి ఒక్క అమ్మాయి, మహిళ కోరుకుంటుంది. వారి సౌందర్యాన్ని రెట్టింపు చేసుకోవడానికి, వారి అందాన్ని కాపాడుకోవడానికి ఏవేవో స్కిన్‌కేర్ రొటీన్స్ ఫాలో అవుతుంటారు. ఎక్కువమంది ఫాలో అయ్యే.. బ్యూటీకేర్ రొటీన్ ఫేస్ మాస్క్‌లు. వారి అందానికి మెరుగులు పెట్టడానికి.. ఇంట్లో దొరికే సహజమైన వస్తువులతోనే.. ఫేస్‌మాస్క్‌లు వేసేస్తూ ఉంటారు. అయితే, ఫేస్‌మాస్క్ అప్లై చేసేప్పుడు చేసే కొన్ని పొరపాట్ల కారణంగా దుష్ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ఫేస్‌మాస్క్ అప్లై చేసేప్పుడు చేయకూడని 5 పొరపాట్లు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం. ప్యాచ్ టెస్ట్ చేయట్లేదా.. కొత్తరకం ఫేస్‌మాస్క్ అప్లై చేసేముందు.. ప్యాచ్ టెస్ట్ కచ్చితంగా చేసుకోవాలని నిపుణులు అంటున్నారు. ఒకరికి బాగా పనిచేసే.. ఫేస్ ప్యాక్ మరొకరికి పడకపోవచ్చు. దానిలో పదార్థాలు అలెర్జీ, చికాకు కలిగించవచ్చు. మీరు ఫేస్‌ప్యాక్ అప్లై చేసేముందు.. ఏదైనా చిన్న ప్రాంతంలో ప్యాచ్ టెస్ట్ చేయండం మర్చిపోకండి. రాగులతో ఇలా మాస్క్ వేసుకుంటే.. మొటిమలు మాయం అవుతాయ్, పిగ్మెంటేషన్ కూడా దూరం అవుతుంది..! తరచూ ఫేస్ ప్యాక్ వేస్తున్నారా.. కొంతమంది అందంగా కనిపించాలని తరచూ ఫేస్ ఫ్యాక్స్ వేస్తుంటారు. అయితే వీటిని తరచుగా అప్లై చేస్తే.. ఓవర్ ఎక్స్‌ఫోలియేషన్ అవుతుంది. దీనికారణంగా చర్మం పొడిబారుతుంది, కొన్నిసార్లు చికాకు కూడా కలిగిస్తుంది. . ఓవర్-ఎక్స్‌ఫోలియేషన్ చర్మాన్ని సున్నితంగా మారుస్తుంది. అతి ఏదైనా హాని చేస్తుందని గుర్తుంచుకోండి. ముఖాన్ని శుభ్రం చేసుకోవట్లేదా.. ముఖాన్ని శుభ్రం చేసుకోవట్లేదా.. కొంతమంది ముఖం శుభ్రం చేసుకోకముందే.. ఫేస్‌ప్యాక్ అప్లై చేస్తుంటారు. మీ ముఖాన్ని సరిగ్గా శుభ్రం చేసుకోకుండా.. ప్యాక్ అప్లై చేస్తే.. ఉత్పత్తి సమర్థవంతంగా చర్మంలోని వెళ్లదు. దీనివల్ల ప్యాక్ ఎఫెక్టివ్‌గా పనిచేయదు. ఏదైనా ఫేస్ ప్యాక్ వేసుకునే ముందు మీ ముఖాన్ని శుభ్రం చేసుకోవడం మర్చిపోవద్దు. ప్యాక్‌వేసి ఎక్కువసేపు ఉంచుకోవద్దు.. కొందరు ఫేస్‌ప్యాక్ అప్లై చేసి.. ఎక్కువసేపు ఆరనిస్తారు. ఇలా చేస్తే.. చర్మానికి చికాకు కలిగిస్తుంది. అంతేకాదు, చర్మంలోని సహజ నూనెలు కోల్పోతాయి. మీరు ప్యాక్ ఆరిన వెంటనే శుభ్రం చేయడం చాలా ముఖ్యం.

# ఈ ఆసనాలు చేస్తే సైనస్ తగ్గుతుందట..







సైనస్ ఉంటే ముక్కు మూసుకుపోయి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటుంది. ఇది చలికాలంలో మరింత ఎక్కువ అవుతుంది. అలాంటి సమస్యకి చెక్ పెట్టాలంటే ఈ ఆసనాలు హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి. మన శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటేనే మనం హెల్దీగా ఉండగలం. కానీ, కొన్ని సమస్యల కారణంగా శ్వాస సమస్యలు వస్తాయి. అందులో సైనస్ కూడా ఒకటి. దీని వల్ల ముక్కు రంధ్రాలు మూసుకుపోతాయి. దీనిని అస్సలు తేలిగ్గా తీసుకోలేం. కానీ కొన్ని యోగాసనాలతో సైనస్ సమస్యని పరిష్కరించుకోవచ్చు. సేతు బంధాసనం.. ఇది బ్రిడ్జ్ పోజ్ అని చెప్పొచ్చు. దీనిని చేయడం వల్ల బ్యాక్, కాళ్ళను బలంగా చేస్తుంది. మీ గొంతు, ఛాతీని క్లియర్ చేస్తుంది. మూసుకుపోయిన ముక్కు నుండి ఉపశమనం పొందేలా చేస్తుంది. ప్రాణాయామం.. ఇందులో ముఖ్యంగా అనులోమ, విలోమ, కపాలభాతి వంటి ప్రాణాయామ పద్ధతులు నాసికా రంధ్రాలను క్లియర్ చేస్తాయి. వీటిని చేయడం వల్ల శ్వాస ప్రక్రియలు నియంత్రిస్తాయి. ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుంది. దీంతో ఆక్సిజన్ సరఫరా పెరిగి సమస్యకి పరిష్కారం లభిస్తుంది. భుజంగాసన.. ఇది మీ ఛాతీని ఎక్స్‌పాండ్ చేసి సైనస్ సమస్యల నుండి రిలాక్స్ చేసే నాగు పాము భంగిమ. దీనిని చేయడం వల్ల ఛాతీ ఎక్స్‌పాండ్ అయి వెన్నెముకని బలంగా చేసి వెన్నునొప్పిని కూడా తగ్గిస్తుంది. ఛాతీలో ఇబ్బంది తగ్గడంతో సైనస్ కూడాతగ్గుతుంది. పర్వతాసన.. ముక్కు రంధ్రాలను క్లియర్ చేసి మంట నుండి రిలాక్స్ చేసేలా చేస్తుంది. దీనిని చేయడం వల్ల భుజాలు, చేతులని చాచి చేయొచ్చు. దీని వల్ల సైనస్ వంటి సమస్యలు దూరమవుతాయి.

# తిన్న తర్వాత సోడా కూల్‌డ్రింక్స్ తాగుతున్నారా..





చాలా మందికి బిర్యానీ తింటూ కూల్ డ్రింక్స్ తాగడం అలవాటు. దీని వల్ల కడుపులో హాయిగా ఉందనుకుంటారు. కానీ, కొన్ని సమస్యలున్నాయి. అవేంటో తెలుసుకోండి. తిన్న తర్వాత సోడా, కూల్‌డ్రింక్స్ తాగుతున్నారా.. జాగ్రత్త.. ఏదైనా హెవీగా భోజనం చేసినప్పుడు చాలా మంది సోడా, కూల్ డ్రింక్స్ తాగడం చేస్తుంటారు. లేదా నిమ్మకాయ సోడాలో ఉప్పు కలిపి తాగుతారు. దీని వల్ల కడుపులో కాస్త రిలాక్స్‌గా ఉన్నట్లుగా త్రేన్పులు వస్తాయి. అప్పటికప్పుడు రిలాక్స్‌గా ఫీల్ అవుతారు. కానీ, తర్వాత కొన్ని సమస్యలొస్తాయని చెబుతున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకోండి.


సోడా తాగితే.. భోజనం చేశాక సోడా తాగితే ఎక్కువగా తినాలనే కోరికలు తగ్గుతాయి. వెంటనే కడుపులో పేరుకుపోయిన గ్యాస్ పోయినట్టుగా అనిపిస్తుంది. కానీ, ఇది తాత్కాలికంగా మాత్రమే. తిన్నాక సోడా తాగితే గ్యాస్ పెరుగుతుంది. దీంతో పాటు చాలా సమస్యలొస్తాయి.

గ్యాస్ పెరిగితే.. కడుపులో గ్యాస్ పెరిగితే పొట్ట నొప్పి వస్తుంది. ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా అనిపిస్తుంది. దీంతో కూర్చోలేరు, నించోలేరు ఇబ్బందిగా ఉంటుంది. అదే విధంగా కొంతమందికి గుండెల్లో మంట, మలబద్ధకం, త్రేన్పులు, వెన్నునొప్పి వీటితో పాటు ఛాతీ నొప్పి కూడా వచ్చే అవకాశం ఉంది.





జ్యూసెస్.. ఇక కొంతమంది, అదే విధంగా తిన్న తర్వాత జ్యూస్ కూడా తాగుతారు. ఇలా తాగడం కూడా అస్సలు మంచిది కాదు. దీని వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. దీంతో బరువు కూడా పెరుగుతారు. అందుకే, వీటిని తాగకపోవడమే మంచిది. ఏం తాగాలి.. తిన్న తర్వాత వేడినీరు తాగడం మంచిది. భోజనం మధ్యలో నీరు తాగొద్దు. తిన్న తర్వాత కాసేపటికి గోరువెచ్చని నీరు, జీలకర్ర నీరు తాగడం మంచిది. మీకు ఏం తాగడం ఇష్టం లేకపోతే కాసేపటి తర్వాత గోరువెచ్చని నీరు తాగండి. దీంతో తిన్న ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. వీలైతే హెర్బల్ టీలు కూడా తాగొచ్చు.

# గుండెకు చాలా మంచిది




ఫైబర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బరువును కంట్రోల్‌లో ఉంచడంలో, జీర్ణక్రియ సక్రమంగా పనిచేయడానికి ఫైబర్ కీలక పాత్ర పోషిస్తుంది. రోజూవారీ ప్రతిపాదించిన ఫైబర్ తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది, ఫైబర్స్ గట్ మైక్రోబయోటాను మీడియేట్ చేస్తుంది, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులో రకరకాలు ఉండొచ్చు గానీ ప్రధానమైనవి నీటిలో కరిగేది, నీటిలో కరగనిది. నీటిలో కరిగే పీచు మృదువుగా ఉంటుంది. నీటిని పీల్చుకోవటం ద్వారా ఇది మల పదార్థం ఏర్పడేలా, విసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. ఇది కూరగాయలు, విత్తనాలు, దంపుడు బియ్యం, బార్లీ, ఓట్స్ వంటి వాటితో లభిస్తుంది. నీటిలో కరగని ఫైబర్ కాస్త గట్టిగా ఉంటుంది. లివర్ నుంచి పేగుల్లోకి వచ్చే కొలెస్ట్రాల్‌ను ఇది పట్టేసుకుంటుంది. ఇది విత్తనాలు, పండ్లు, పప్పుధాన్యాలతో లభిస్తుంది. ఫైబర్ రిచ్ ఫుడ్స్ మన డైట్‌లో తీసుకుంటే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చో నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గుతారు.. ఫైబర్స్ మన శరీరంలోని గట్ బాక్టీరియాను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. ఫైబర్ రిచ్ డైట్ మన కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. త్వరగా ఆకలి వేయకుండా నియంత్రిస్తుంది.. తద్వారా అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంటాం. ఫైబర్ శరీరంలోని కొవ్వు త్వరగా కరగడానికి సహాయపడుతుంది, బెల్లీ ఫ్యాట్ తగ్గుతుంది. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతుంది.. ఫైబర్ రిచ్ డైట్ బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది, ఎందుకంటే మానవ శరీరం ఫైబర్‌ను గ్రహించుకోలేదు, విచ్ఛిన్న చేయలేదు. ఇది కార్బోహైడ్రేట్ల కారణంగా.. రక్తంలో పెరిగే చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణం కాకుండా చూస్తూ రక్తంలోకి గ్లూకోజు నెమ్మదిగా వెళ్లేలా చేస్తుంది. వైద్యులు సాధారణంగా 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు ప్రతిరోజూ 22-35 గ్రాముల ఫైబర్ తీసుకోవాలని సిఫార్సు చేస్తారు.





గుండెకు మంచిది.. ఫైబర్ రిచ్ డైట్ గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. నీటిలో కరగని ఫైబర్ . లివర్ నుంచి పేగుల్లోకి వచ్చే కొలెస్ట్రాల్‌ను ఇది పట్టేసుకుంటుంది. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. కరగని ఫైబర్ ఎక్కువగా.. విత్తనాలు, పండ్లు, పప్పుధాన్యాలతో లభిస్తుంది. ఫైబర్ రిచ్ ఫుడ్స్ హైపర్‌టెన్షన్‌ను, శరీరంలోని ఇన్ఫ్లమేషన్‌ను కూడా కంట్రోల్‌లో ఉంచుతుంది.

క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తుంది.. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, చిక్కుళ్లలో లభించే ఫైబర్ కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. నీటిలో కరిగే పీచు మృదువుగా ఉంటుంది. నీటిని పీల్చుకోవటం ద్వారా ఇది మల పదార్థం ఏర్పడేలా, విసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. రెగ్యులర్ ప్రేగు కదలికలు సంభావ్య హానికరమైన పదార్థాలు పెద్దప్రేగు లైనింగ్‌తో సంబంధంలో ఉండే సమయాన్ని తగ్గిస్తాయి, ఇది కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎంత తీసుకోవాలి.. ఫైబర్ అవసరం జీర్ణ వ్యవస్థ పరిమాణాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది. పెద్దగా ఉంటే ఎక్కువ ఫైబర్ కావాలి. ఉదాహరణకు- 50 కిలోల బరువు ఉన్నవారికి రోజుకు 20-25 గ్రాములు అవసరం. అదే 75 కిలోల బరువుంటే సుమారు 30-35 గ్రాములు కావాలి.



ఒకప్పుడు బట్టలు టైట్‌గా ఉంటే ఫ్యాషన్. కానీ, ఎప్పటికప్పుడు ట్రెండ్స్ మారుతుంటాయి. కాబట్టి, ప్రజెంట్ కాస్తా లూజ్‌గా ఉండే డ్రెస్సెస్‌ని కూడా ట్రై చేస్తున్నారు. వదులైన బట్టలు వేసుకుంటే స్టైల్‌తో పాటు ఈ లాభాలు కూడా.. నిజానికి లూజ్‌గా ఉండే బట్టలు అంటే అంతగా ఇష్టపడరు. దీని వల్ల తమ లుక్స్ అతగా బాగోవని అనుకునేవారు. కానీ, ఇప్పుడు చాలా మంది కంఫర్ట్‌నెస్‌ని కోరుకుంటారు. సెలబ్రిటీలు సైతం వదులుగా ఉండే బట్టల్ని స్టైల్ చేసి పోజులివ్వడంతో చాలా మంది లూజ్‌గా ఉండే బట్టల్ని వేసుకుంటున్నారు. మీరు ఇందుకోసం మళ్ళీ షాపింగ్ చేయాల్సిన అవసరం లేదు. మీ ఇంట్లో వారి బట్టల్ని స్టైల్ చేయొచ్చు. అందుకోసం ఏ టిప్స్ పాటించాలో

# వదులైన బట్టలు వేసుకుంటే..






చూద్దాం. లూజ్ ప్యాంట్స్.. లూజ్ ప్యాట్స్‌ని కాస్తా టైట్‌గా ఉండే టాప్స్, ఫన్నీ షర్ట్స్, క్రాప్ టాప్‌తో మ్యాచ్ చెయొచ్చు. అదే విధంగా.. లూజ్‌గా ఉన్న ప్యాట్స్ వేసుకున్నప్పుడు వాటిపైకి షూస్ వేసుకుంటే మంచి లుక్ వస్తుంది.

కుర్తీ.. మీరు లూజ్‌గా ఉండే కుర్తీలు కూడా వేసుకోవచ్చు. ఈ కుర్తీని స్టైల్ చేసే ముందు మీకు సెట్ అవుతుందో లేదో తెలుసుకోండి. అదే విధంగా, కొన్ని మెటీరియల్స్ కుర్తీలు, కాటన్ కుర్తీలు అందరికీ సెట్ కాకపోవచ్చు. కాబట్టి, కుర్తీని సెలక్ట్ చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవచ్చు.

బీచ్ లుక్.. లూజ్‌గా ఉన్న డ్రెస్సెస్ మంచి బీచ్ లుక్‌ని కూడా ఇస్తాయి. ఇందుకోసం లూజ్ మ్యాక్సీ డ్రెస్ వేసుకోవచ్చు. పార్టీ లుక్ ఇవ్వడానికి బెల్ట్, బూట్స్‌తో దీనిని పేర్ అప్ చేయొచ్చు. అదే విధంగా, షార్ట్ ప్యాంట్, లూజ్ టీ షర్ట్స్, మినీ టిప్స్, షర్ట్స్ స్టైల్ చేయొచ్చు.

లూజ్ టీ షర్ట్.. లూజ్ టీ షర్ట్ ఎంత కంఫర్ట్‌గా ఉంటుందో అంతే ఫ్యాషన్‌గా కూడా కనిపిస్తుంది. వదులుగా ఉండే టీ షర్ట్స్ క్యాజువల్ లుక్‌ని ఇస్తుంది. వీటికి మ్యాచింగ్‌గా మీరు చక్కని షార్ట్స్ వేసుకోవచ్చు. బ్యాగీ ప్యాంట్స్‌కి కూడా బానే ఉంటాయి. కార్గో ప్యాంట్స్ కూడా చక్కని ఎలివేషన్‌ని ఇస్తాయి.


లూజ్ షర్ట్.. మీరు లూజ్‌గా ఉండే బట్టలు వేసుకోవాలంటే ముందుగా మీకు లూజ్ షర్ట్ ఉండాలి. అయితే, వాటిని మీరు వేసుకునేందుకు లోపలై సరైన ఇన్నర్స్ వేసుకోవాలి. అది మీ బాడీని మొత్తం కవర్ చేయాలి. తర్వాత ఈ షర్ట్‌ని స్కిన్నీ ఫిట్ జీన్స్, స్కర్ట్స్, ప్యాంట్స్‌తో పేర్ అప్ చేయొచ్చు. వీటిని ఎలివేట్ చేయాలంటే మంచి బెల్ట్, బూట్స్ వేసుకోండి. మీరు లూజ్‌గా ఉండే బట్టలు వేసుకున్నప్పుడు కొన్ని విషయాలను గుర్తుపెట్టుకోవాలి. మంచి కలర్ కాంబినేషన్స్ ఫాలో అవ్వాలి. ఎంచుకున్న డ్రెస్సెస్‌కి సరిపోయే షూ, యాక్సెసరీస్ తీసుకోవాలి. మేకప్ కూడా డీసెంట్‌గా ఉండాలి.

లూజ్ బట్టలతో లాభాలు.. టైట్‌గా ఉండే డ్రెస్సెస్ కంటే లూజ్‌గా ఉండే బట్టలు వేస్తే చర్మ సమస్యలు రావు. చర్మానికి వెంటిలేషన్ అందుతుంది. చెమట ఎక్కువగా రాదు. దీంతో చెమట వాసన రాదు. ఇబ్బంది కూడా ఉండదు.

# పెళ్ళికి ముందు ఈ పనులు చేయాల్సిందే..





పెళ్ళి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యం. ఈ ఘట్టం ముందు కొన్ని పనులు చేయడం చాలా ముఖ్యం. అవేంటో తెలుసుకోండి.

ప్రతి జీవితంలోనూ ఒకరు తోడుగా ఉండడం చాలా ముఖ్యం. అప్పుడే జీవితం ఆనందమయమవుతుంది. అందుకే ఓ వయసు వచ్చాక తల్లీదండ్రులు పిల్లలకి పెళ్ళిళ్ళు చేసేస్తారు. అయితే, పెళ్ళి చేసే ముందు కొన్ని పనులు తప్పకుండా చేయడం మంచిది. అలాంటి పనులతో జీవితాన్ని హ్యాపీగా ఆస్వాదించొచ్చు. అవేంటో తెలుసుకోండి.

సెల్ఫ్ లవ్.. మిమ్మల్ని మీరు ఎంత లవ్ చేసుకుంటారో మీ చుట్టూ ఉన్నవారు కూడా మిమ్మల్ని అంత లవ్ చేస్తారు. కాబట్టి, ఎక్కువగా మిమ్మల్ని మీరు ప్రేమించుకునేలా చూడండి. అడ్వెంచర్స్.. లైఫ్‌లో ప్రతి ఒక్క విషయాన్ని ఆస్వాదించాలి. అందుకోసం మీరు మీ కంఫర్ట్ జోన్‌లోనే వీలైనన్నీ అడ్వెంచర్స్ చేయడం చాలా ముఖ్యం. అందుకే అడ్వెంచర్స్ చేసేయండి. డబ్బు.. అదే విధంగా మ్యారేజ్‌కి ముందు మీకంటూ కొద్దిగా మనీ సేవ్ చేసుకోవడం చాలా ముఖ్యం. సెల్ఫ్ ఇండిపెండెంట్‌గా ఉండేందుకు జాబ్, బిజినెస్ చేయడం చాలా ముఖ్యం. దీని వల్ల మీకంటూ కాస్తా డబ్బు ఉంటుంది.

సామాజిక సేవ.. వీలైనంత వరకూ కొద్దిగానైనా సాజిక సేవకి టైమ్ కేటాయించండి. దీని కోసం మీరు వాలంటీర్‌గా కూడా పనిచేయొచ్చు. అది ఏ రూపంగా అయినా సరే సామాజిక సేవ చేయడం ముఖ్యమని గుర్తుపెట్టుకోండి. టైమ్ స్పెండ్.. అదే విధంగా, స్నేహితులు, బంధువులతో వీలైనంతత వరకూ ఎక్కువ సమయాన్ని గడపండి. వీలైతే మ్యారేజ్ అయ్యాక కూడా ఈ రిలేషన్‌ని కంటిన్యూ చేయండి. దీని వల్ల మీ రిలేషన్ గ్యాప్ రాకుండా ఉంటుంది. ఇష్టపడే పనులు.. అదే విధంగా, మీకు ఇష్టమైన పనులు చేయండి. దీని వల్ల ప్రతి దాన్ని ఆస్వాదించిన వారవుతారు. అదే విధంగా ఏదైనా నేర్చుకోవడానికి ట్రై చేయండి. చాలా కళలు ఉన్నాయి. కొత్త విషయాలు నేర్చుకోండి. ఇవి జీవితంలో ఏదైనా టైమ్‌లో హెల్ప్ అవుతాయి. హెల్త్.. ఈ టైమ్‌లో మీ హెల్త్‌పై కూడా కేర్ తీసుకోండి. మానసిక, శారీరకంగా ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోండి. మంచి హెల్దీ ఫుడ్ తీసుకోండి. రెగ్యులర్‌గా వర్కౌట్ చేయండి. హ్యాపీగా నిద్రపోండి. సింగిల్ జర్నీ.. జీవితంలో ఒంటరిగా ప్రయాణించడం అనేది ప్రతి ఒక్కరూ కూడా ఎక్స్‌పీరియెన్స్ చేయాలి. దీని వల్ల ఎలాంటి పరిస్థితినైనా ఒంటరిగా ఎదుర్కొనే శక్తి మీకు అందిస్తాయి. అందుకే కచ్చితంగా ఒంటరిగా ప్రయాణాలు చేసి చూడండి. అదే చాలా వరకూ హ్యాపీనెస్ ఇస్తుంది.

# రామ్‌చరణ్ సరసన ఛాన్స్!

కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి వచ్చి తక్కువ కాలంలోనే దక్షిణాదిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న రుక్మిణి వసంత్ ప్రస్తుతం స్టార్ హీరోల సరసన వరుస అవకాశాలు దక్కించుకుంటూ దూసుకుపోతోంది. 2019లో 'బీర్బల్' సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైన రుక్మిణికి, 2023లో విడుదలైన 'సప్త సాగరాలు దాటి' చిత్రం మంచి బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమాలో ఆమె చూపించిన సహజ నటన, ఎమోషనల్ డెప్త్ ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. ఆ తర్వాత రిషబ్ శెట్టి హీరోగా తెరకెక్కిన 'కాంతార: చాప్టర్ 1'లో కీలక పాత్రలో కనిపించి బ్లాక్‌బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఈ సినిమాతో ఆమె పేరు పాన్ ఇండియా స్థాయిలో వినిపించడంతో పాటు, రుక్మిణి వసంత్ కెరీర్ ఒక్కసారిగా నెక్స్ట్ లెవల్‌కు వెళ్లింది.




ఈ విజయాల ఊపులోనే రుక్మిణి ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'డ్రాగన్'లో హీరోయిన్‌గా నటిస్తోంది. ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోతో, ప్రశాంత్ నీల్ లాంటి దర్శకుడితో అవకాశం దక్కడం ఆమెకు మరింత క్రేజ్ తీసుకొచ్చింది. ఈ ప్రాజెక్ట్ విడుదలైతే రుక్మిణి పాన్ ఇండియా రేంజ్ మరింత బలపడుతుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇదిలా ఉండగా, ఆమె కెరీర్‌కు సంబంధించిన మరో ఆసక్తికర వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నెక్స్ట్ సినిమాకు రుక్మిణి వసంత్ ఎంపికైనట్లు టాక్ నడుస్తోంది. ప్రస్తుతం రామ్ చరణ్ 'పెద్ది' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా పూర్తైన తర్వాత దర్శకుడు సుకుమార్ తో చరణ్ చేయబోయే తదుపరి ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయని, ప్రీ–ప్రొడక్షన్ దశలో ఉన్నట్లు సమాచారం. వీరి కాంబినేషన్లో

గతంలో వచ్చిన 'రంగస్థలం' ఇండస్ట్రీ హిట్‌గా నిలవడంతో ప్రస్తుత ప్రాజెక్టుపై భారీ అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలో చరణ్ కోసం హీరోయిన్ ఎంపికపై చర్చలు జరుగుతుండగా, రుక్మిణి వసంత్ పేరు బలంగా వినిపిస్తోంది. సుకుమార్ కథకు ఆమె క్యారెక్టర్ పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని, అందుకే ఆమెను ఫైనల్ చేసినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్.

# చివరి షెడ్యూల్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అంటేనే తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఓ ప్రత్యేక బ్రాండ్. ఆయన పేరు వినిపిస్తే చాలు% అభిమానుల్లో ఒక రేంజ్‌లో ఎగ్జైట్మెంట్ మొదలవుతుంది. ముఖ్యంగా దర్శకుడు హరీశ్ శంకర్‌తో కలిసి చేసిన 'గబ్బర్ సింగ్' సినిమా అప్పట్లో బాక్సాఫీస్ దగ్గర సృష్టించిన సంచలనం ఇప్పటికీ అభిమానుల జ్ఞాపకాలలో తాజాగా ఉంటుంది. మాస్ డైలాగ్స్, పవన్ స్టైల్, ఎనర్జిటిక్ ప్రజెన్స్% అన్నీ కలిసి 'గబ్బర్ సింగ్'ను ఇండస్ట్రీ హిట్‌గా నిలబెట్టాయి. ఆ తర్వాత మళ్లీ ఈ కాంబోలో వస్తున్న సినిమా కావడంతోనే 'ఉస్తాద్ భగత్ సింగ్'పై ప్రారంభం నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో పవన్ కళ్యాణ్ సరసన రాశీ ఖన్నా, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు.



తాజాగా ఈ సినిమాకు సంబంధించి కీలక అప్‌డేట్‌ను దర్శకుడు హరీశ్ శంకర్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ప్రస్తుతం 'ఉస్తాద్ భగత్ సింగ్' చివరి షెడ్యూల్ షూటింగ్ జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సినిమాటోగ్రాఫర్ బోస్‌తో కలిసి ఉన్న ఫోటోలను షేర్ చేసిన హరీశ్ శంకర్% మెరుపు వేగంతో పనిచేసే అయనంక బోస్ లేకపోతే ఈ షెడ్యూల్ సాధ్యం అయ్యేది కాదని ప్రశంసలు కురిపించారు. లైటింగ్ విషయంలో ఆయన చూపించిన కమిట్‌మెంట్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. షెడ్యూల్ ఎప్పటి వరకూ కొనసాగుతుందనే వివరాలు వెల్లడించకపోయినా% ఇది చివరి షెడ్యూల్ అని చెప్పడంతో పవన్ కళ్యాణ్ అభిమానులు విడుదల తేదీపై ఆశలు పెంచుకుంటున్నారు.

సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ మరోసారి తన మార్క్ మాస్ బీట్‌తో అభిమానులను మెప్పించారు. చాలా రోజుల తర్వాత పవన్ కళ్యాణ్ ఫుల్ ఎనర్జీతో డ్యాన్స్ చేయడం ఈ పాటకు మరింత హైలైట్‌గా మారింది. దినేష్ మాస్టర్ పవన్ బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా స్టెప్పులు డిజైన్ చేయగా గాయకుడు విశాల్ దద్లానీ ఉత్సాహంగా ఆలపించిన విధానం పాటకు అదనపు బలాన్ని ఇచ్చింది. భాస్కర భట్ల రాసిన క్యాచీ లిరిక్స్ కూడా యువతను ఆకట్టుకుంటున్నాయి. మొత్తం మీద 'ఉస్తాద్ భగత్ సింగ్' చివరి షెడ్యూల్ అప్‌డేట్, 'దేఖ్‌లేంగే సాలా' పాటకు వచ్చిన అద్భుత స్పందనతో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్న ఈ సినిమాతో పవర్ స్టార్ మరోసారి మాస్ రికార్డులు సృష్టిస్తాడనే నమ్మకం అభిమానుల్లో బలంగా కనిపిస్తోంది.

# గుర్తుపట్టకుండా ఉందిగా

సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ మరోసారి ప్రేక్షకులను ఆశ్చర్యపరచేందుకు సిద్ధమవుతున్నారు. మెగాస్టార్ చిరంజీవి నుంచి టాలీవుడ్ టాప్ హీరోల వరకు నటించి తనదైన గుర్తింపు సంపాదించుకున్న రాధికా, హీరోయిన్‌గా మాత్రమే కాకుండా క్యారెక్టర్ ఆర్టిస్టుగా కూడా విభిన్న పాత్రల్లో మెప్పించారు. ఇప్పుడు ఆమె కెరీర్‌లోనే భిన్నమైన పాత్రతో తమిళ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. రాధికా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా తమిళ చిత్రం 'తాయి కిళవి'. ఈ సినిమాకు శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహించగా, ప్రముఖ నటుడు శివకార్తికేయన్ నిర్మాతగా వ్యవహరించారు. అరుళ్ దాస్, బాల శరవణన్, సింగమ్ పులి వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రంలో రాధికా పూర్తిగా మారిపోయిన లుక్‌లో కనిపించనున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే కథలో, ఊరిలో రుణాలు ఇచ్చే వృద్ధురాలు 'పసుపు తాయి' గా ఆమె పాత్ర రూపు దిద్దుకుంది. ఇప్పటివరకు రాధికాను ఇలా చూడలేదని చెప్పే స్థాయిలో ఆమె గెటప్, మేనరిజమ్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై ఆసక్తిని



పెంచింది. 'పసుపు తాయి' కలెక్షన్ల కోసం వస్తుందన్న భయంతో ఊరంతా పరుగులు తీసే సన్నివేశాలు థ్రిల్‌ను కలిగిస్తున్నాయి. రాధికా లుక్స్‌తోనే టెన్షన్ క్రియేట్ చేయడం సినిమాకు ప్రధాన హైలైట్‌గా మారింది. 'తాయి కిళవి' చిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరి 20న థియేటర్లలో విడుదల కానుంది. ఈ మూవీ తెలుగులో రీమేక్ అవుతుందా లేదా డబ్బింగ్‌తో విడుదల చేస్తారా అన్న విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే ఒకప్పటి తరం అభిమాన హీరోయిన్ అయిన రాధికా ఈ డిఫరెంట్ పాత్రతో తెలుగులోనూ ప్రేక్షకులను పలకరిస్తే బాగుంటుందన్న అభిప్రాయం సోషల్ మీడియాలో వినిపిస్తోంది. మొత్తానికి, 'పసుపు తాయి'గా రాధికా శరత్‌కుమార్ చేస్తున్న ఈ ప్రయోగం ఆమె కెరీర్‌లో మరో గుర్తుండిపోయే పాత్రగా నిలుస్తుందేమో చూడాలి.

# ఫ్యాన్స్‌కు సర్‌ప్రైజ్

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు 2025 సంవత్సరం తన జీవితంలో అత్యంత ప్రత్యేకమైన ఏడాదిగా నిలిచిపోయిందని చెబుతూ ఎమోషనల్ సోషల్ మీడియా పోస్ట్ చేసింది. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎన్నో కీలక మైలురాళ్లను ఈ ఏడాది చేరుకున్నానని పేర్కొంది. ఈ సందర్భంగా భర్త రాజ్ నిడిమోరుతో కలిసి ఉన్న అరుదైన పెళ్లి ఫోటోను షేర్ చేసి అభిమానులను సర్‌ప్రైజ్ చేసింది. 2025 ముగింపు దశకు చేరుకుంటున్న నేపథ్యంలో, క్రిస్మస్ రోజున సమంత తన ఏడాది జ్ఞాపకాలను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది. గురువారం చేసిన ఈ పోస్ట్ క్షణాల్లోనే వైరల్‌గా మారింది. ఫోటోలు, వీడియోలతో పాటు "కృతజ్ఞతతో నిండిన సంవత్సరం" అంటూ ఇచ్చిన క్యాప్షన్ అభిమానులను ఆకట్టుకుంటోంది.

ఫోటోలలో సమంత, రాజ్ పెళ్లి దుస్తుల్లో కనిపించిన అన్‌సీన్ చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆ ఫోటోలో రాజ్ ఫన్నీగా ఎక్స్‌ప్రెషన్ ఇవ్వగా, సమంత చిరునవ్వుతో కనిపించింది. వీటితో పాటు జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న వీడియో, తన సొంత నిర్మాణ సంస్థలో తెరకెక్కిన 'శుభం' సినిమాలో క్యామియో లుక్, క్రిస్మస్ ట్రీతో ఉన్న ఫోటోలను కూడా ఆమె షేర్ చేసింది. ఈ




ఫోటోలు నెట్టింట తెగవైరల్ అవుతున్నాయి. ఇక డిసెంబర్ 1, 2025న కోయంబత్తూర్‌లోని ఈషా ఫౌండేషన్లో యోగ సంప్రదాయ పద్ధతిలో సమంత, రాజ్ నిడిమోరు వివాహం చేసుకున్నారు. వీరిద్దరూ మొదటగా 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' (2021), ఆ తర్వాత 'సిటాడెల్: హనీ బన్నీ' (2024) వెబ్ సిరీస్‌లలో కలిసి పనిచేశారు. 2023 నుంచే వీరిద్దరి మధ్య డేటింగ్ జరుగుతోందన్న వార్తలు వినిపించాయి. అయితే అప్పట్లో రాజ్ తన వ్యక్తిగత జీవితం గురించి అధికారికంగా స్పందించకపోవడంతో ఆ వార్తలపై అనుమానాలు కొనసాగాయి. 2024లో కలిసి ఈవెంట్లలో కనిపించడం, సమంత సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలతో వారి రిలేషన్‌షిప్‌పై స్పష్టత వచ్చింది. చివరికి ఈ డిసెంబర్‌లో వివాహంతో ఒక్కటయ్యారు.

ఈ ఏడాదే సమంత తన సొంత నిర్మాణ సంస్థ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' ను ప్రారంభించి, తొలి సినిమాగా 'శుభం'ను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది.

# బాక్సాఫీస్‌ను ఏలుతున్న అవతార్

ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను మరో లోకంలోకి తీసుకెళ్లిన సినిమాల జాబితాలో దర్శకుడు జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన 'అవతార్' ఫ్రాంచైజ్ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. 2009లో విడుదలైన అవతార్‌తో ప్రారంభమైన ఈ ఎపిక్ విజువల్ వండర్, సినిమా చరిత్రనే మార్చేసింది. నెవర్ బిఫోర్ ఎక్స్‌పీరియన్స్ అందించిన తొలి రెండు భాగాల తర్వాత, తాజాగా విడుదలైన అవతార్ పార్ట్ 3 కూడా బాక్సాఫీస్ వద్ద స్థిరంగా దూసుకుపోతూ మంచి వసూళ్లు సాధిస్తోంది. ఇప్పటికే విడుదలైన మూడు అవతార్ సినిమాలు కలిపి ప్రపంచవ్యాప్తంగా 5.6 బిలియన్ డాలర్లకు పైగా గ్రాస్ వసూళ్లు రాబట్టినట్లు సమాచారం. ఇంకా థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతుండటంతో, ఈ మొత్తం మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి.

ఈ రికార్డుతో అవతార్ ఫ్రాంచైజ్ ప్రపంచ సినీ చరిత్రలో విడుదలైన అన్ని ఫ్రాంచైజ్‌లు, ట్రయాలజీలను దాటుకుని ఆల్‌టైమ్ హైయెస్ట్ గ్రాసింగ్ ఫ్రాంచైజ్గా నిలిచింది. అవతార్ తర్వాతి స్థానాల్లో స్టార్ వార్స్, జురాసిక్ వరల్డ్, స్పైడర్‌మ్యాన్, ది హాబిట్ ట్రయాలజీ వంటి భారీ ఫ్రాంచైజ్‌లు ఉన్నట్లు తెలుస్తోంది. అద్భుతమైన విజువల్స్, గ్రౌండ్ బ్రేకింగ్ టెక్నాలజీ, ఎమోషనల్ స్టోరీటెల్లింగ్‌తో జేమ్స్ కేమెరూన్ మరోసారి తన ముద్ర వేసారని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బాక్సాఫీస్ వద్దనూ, ప్రేక్షకుల ఆదరణలోనూ 'అవతార్' టాప్ పొజిషన్‌లోనే కొనసాగుతుండటం విశేషంగా మారింది.



# సెన్సేషనల్ రికార్డు!

గత కొంతకాలంగా సరైన విజయాలు లేక బాక్సాఫీస్ వద్ద బోసిపోయిన బాలీవుడ్‌కు తాజాగా భారీ ఊరట లభించింది. పెద్దగా ముందస్తు హైప్ లేకుండానే విడుదలైన ఓ సినిమా, రిలీజైన కొద్ది రోజుల్లోనే ప్రేక్షకులను థియే టర్లకు పరుగులు పెట్టిస్తోంది. ఆ సినిమానే రణ్‌వీర్ సింగ్ హీరోగా నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్'. డిసెంబర్ 5న ప్రేక్ష కుల ముందుకు వచ్చి న ఈ సినిమా విడు దలైన నాటి నుంచి మౌత్ టాక్‌తో దూసుకు పోతూ, హిందీ బాక్సాఫీస్‌ను శాసి స్తోంది. పాకిస్తాన్ బ్యాక్ డ్రాప్‌లో సాగిన కథ, రణ్‌వీర్ సింగ్ ఎనర్జిటిక్ నటన, పవర్‌ఫుల్ సపోర్టింగ్ క్యారెక్టర్లు ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా యువతతో పాటు మాస్ ఆడియెన్స్ కూడా ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారు. ఆదిత్య ధార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ధురంధర్' లో రణ్‌వీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్, అక్షయ్ ఖన్నా, సారా అర్జున్ వంటి స్టార్ నటులు కీలక పాత్రలు పోషించారు. ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్సులు, ఎమోషనల్ డ్రామా, స్టైలిష్ మేకింగ్ కలగలిపి 'ధురంధర్'ను ఒక ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌గా నిలి పాయి. ముఖ్యంగా అక్షయ్ ఖన్నా నటనపై విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కుతున్నాయి. గత కొంతకాలంగా సరైన విజయా లు లేక బాక్సాఫీస్ వద్ద బోసిపోయిన బాలీవుడ్‌కు తాజాగా భారీ ఊర ట లభించింది. పెద్దగా ముందస్తు హైప్ లేకుండా నే విడుదలైన ఓ సినిమా, రిలీజైన కొద్ది రోజుల్లోనే ప్రేక్షకులను థియేటర్లకు పరుగులు పెట్టిస్తోంది. ఆ ఇక కలెక్షన్ల విషయానికి వస్తే 'ధురంధర్' బాలీవుడ్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని





లిఖించింది. విడుదలైన 21 రోజుల్లోనే ఈ సినిమా ఏకంగా 1000 కోట్ల క్లబ్‌లోకి ఎంటర్ అయి సంచలనం సృష్టించింది. దేశవ్యాప్తంగా రూ.668.80 కోట్ల కు పైగా వసూళ్లు సాధించగా, ప్రపంచవ్యాప్తంగా రూ.1006.7 కోట్ల గ్రాస్ కలెక్షన్లను నమోదు చేసింది. క్రిస్మస్ రోజున మాత్రమే ఈ సినిమా రూ.26 కోట్లకు పైగా వసూ లు చేసి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది.

మూడో వారంలోకి అడుగు పెట్టినప్పటికీ వసూళ్లలో ఎలాంటి తగ్గుదల కనిపించకపోవడం ఈ సినిమా బలమైన కంటెంట్‌కు నిదర్శనంగా మారింది. ట్రేడ్ విశ్లేషకుల మాటల్లో చెప్పాలంటే, ఈ జోరు ఇలాగే కొనసాగితే 'ధురంధర్' ఖాతాలో మరిన్ని రికార్డులు చేరడం ఖాయం. హాలీవుడ్ దిగ్గజం జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన 'అవతార్: ఫైర్ అండ్ యాష్' విడుదలైనప్పటికీ, ఇండియా కలెక్షన్లపై 'ధురంధర్' ఆధిపత్యం కొనసాగుతుండటం విశేషం. ఇప్పటికే మేకర్స్ ఈ సినిమాకు సీక్వెల్‌ను ప్రకటించగా, రెండో భాగం వచ్చే ఏడాది మార్చి 19న విడుదల కానుంది. మొత్తంగా, బాలీవుడ్‌కు కొత్త ఊపిరి పోసిన సినిమాగా 'ధురంధర్' ఇండస్ట్రీలో చరిత్ర సృష్టిస్తూ దూసుకుపోతోంది. ఈ ఏడాది బాలీవుడ్‌లో 'చావా' చిత్రం రూ.800 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించగా.. ఇప్పుడు 'ధురంధర్' మూవీ ఏకంగా రూ.1000 కోట్ల క్లబ్ చేరడం గమనార్హం.

# తొలి హిట్ దక్కడంతో



ఆది సాయి కుమార్ కథానాయకుడిగా, షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు నిర్మించిన చిత్రం 'శంబాల'. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ సినిమా డిసెంబర్ 25న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలైంది. ప్రీమియర్ల నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం, ఫస్ట్ డే నుంచే హౌస్‌ఫుల్ షోస్‌తో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. ఈ సందర్భంగా గురువారం చిత్రయూనిట్ సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించింది. ఈ వేడుకలో నటుడు సాయి కుమార్, హీరో ఆది సాయి కుమార్, దర్శకుడు యుగంధర్ ముని పాల్గొన్నారు. సాయి కుమార్ భావోద్వేగ ప్రసంగం ఇచ్చాడు. మా నాన్న విజయనగరంలో 'ప్రేమ కావాలి' సినిమా చూసి చెప్పిన మాటలు ఇవాళ మళ్లీ గుర్తొచ్చాయి. ఈ రోజు ప్రతి చోటా హౌస్‌ఫుల్ బోర్డులు పడుతున్నాయంటే ఎంతో ఆనందంగా ఉంది. నా 50 ఏళ్ల సినీ ప్రయాణంలో 300కి పైగా సినిమాల్లో నటించాను, వెయ్యికి పైగా చిత్రాలకు డబ్బింగ్ చెప్పాను. ప్రతి వారం విడుదలయ్యే సినిమాల ఫలితాలు తెలుసుకుంటూనే ఉంటాను. 'పోలీస్ స్టోరీ' సినిమా హౌస్‌ఫుల్ అవుతుందా అని సందేహపడ్డాను. ఇప్పుడు అదే అనుభూతి 'శంబాల'తో మళ్లీ కలుగుతోంది. నిన్న నేను 'శంబాల' టీషర్ట్ వేసుకుని థియేటర్ విజిట్‌కు వెళ్లాను. వెళ్లిన ప్రతి చోటా అద్భుతమైన స్పందన వచ్చింది" అని తెలిపారు. ఆది కూడా నా లాగానే డైరెక్టర్ యాక్టర్. నా వాయిస్ ఓవర్ ఈ సినిమాకు పెద్ద ప్లస్ అయిందని చెబుతున్నారు. సనాతన ధర్మాన్ని స్పృశిస్తూ యుగంధర్ ఈ సినిమాను అద్భుతంగా తీశారు. కంటెంట్ ఉన్న సినిమాలే విజయం సాధిస్తాయన్నదానికి 'శంబాల' నిదర్శనం. ఇది ప్రజల విజయం. కుటుంబమంతా కలిసి చూడదగ్గ చిత్రం. త్వరలోనే 'శంబాల' టీమ్ సక్సెస్ టూర్ నిర్వహించబో తోంది" అన్నారు. ఇక నా సినీ ప్రయాణంలో అండగా నిలిచిన మీడియాకు, అభిమానులకు, ప్రేక్షకులకు హృదయపూర్వక ధన్యవాదాలు అని ఆది సాయి కుమార్ అన్నాడు.. ప్రీమియర్ల నుంచి డే వన్ వరకు అన్ని చోట్లా హౌస్‌ఫుల్స్ పడుతూనే ఉన్నాయి. భారీ పోటీ మధ్య విడుదలైనా ఈ సినిమా పెద్ద హిట్ కావడం ఆనందంగా ఉంది. త్వరలోనే థియేటర్ల సంఖ్యను పెంచబోతున్నాం. ఈ హాలిడే సీజన్‌ను 'శంబాల'తో ఎంజాయ్ చేయండి" అన్నారు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.